నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
ఫోన్ నెం 704
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ

Regd No. M. 1118

సంపుటం 49 సంచిక 257

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

మహామహు ప్రసిద్ధిగాంచిన
లలిత బత్తీలు
N.K. SUBBIAH SETTY & SONS
"KOKILA BUILDING" BANGALORE-2

గురువారం 20-12-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కొలంబోప్రతిపాదనలపైచర్చకుముందు పెకింగ్‌కే శ్రీమతి సిరిమావో యాత్ర

ఈ 30, లేక 31-న ప్రయాణం కానున్నట్లు అభిజ్ఞుల భావం

కొంబో డిసెంబరు 19 :

సీలోన్ ప్రధానమంత్రి శ్రీమతి బండారనాయకే ఆఫ్రోఏషియా రాజ్యాలప్రతిపాదనలనుభారతచైనాలకుస్వయంగా అందజేసే ప్రయత్నంలో ముందు పెకింగ్‌కు బయలుదేరి వోతారని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

డిశంబరు 30, 31 లలో ఒకరోజునలేదా పెకింగ్‌కు బయలుదేరగలరనిగూడా తెలియవస్తున్నది.

ఆతర్వాతనే ఆవిడ ఢిల్లీనస్తారని, పెకింగ్ నుంచి నేరుగా ఢిల్లీకి రావచ్చుననిగూడా అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వానికి అరుణ అసఫాలీ బృందం నివేదిక

భోపాల్, డిశంబరు 18 : ఇటీవల కొలంబో సందర్శించిన ఆఫ్రోఏషియన్ సామరస్యసంఘం ముగ్గురిసభ్యుల ప్రతినిధి వర్గం భారతప్రభుత్వానికి నివేదిక సమర్పించింది ప్రతినిధివర్గ సభ్యులైన శ్రీ హోమీ ఎస్. దాజీ ఎం. పీ, పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు.

శ్రీ దాజీ గత శనివారం కొలంబోనుండి తిరిగివచ్చారు. ప్రతినిధివర్గంలో మిగతా సభ్యులు శ్రీమతి అరుణాఆసఫాలీ, శ్రీ ఏ. ఎస్. ఆర్. చారి.

కొలంబోలో జరిగిన 6 రాజ్యాల సభ చైనా దురాక్రమణను ఖండిస్తుందని మనం ఎదురు చూసినట్లయితే అది పొరపాటుగా ఊహించటమేనని వారన్నారు. ఇరువక్షాలకు చెందని ఒక మండలాన్ని ఏర్పాటుచేయటానికి సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదర్చటానికి యీరామే కొలంబోసభ ఉద్దేశింపబడిందని వారు తెల్పారు. కొలంబోసభ తీర్మానాంశాలపై వ్యాఖ్యానించటానికి వారు నిరాకరించారు.

శాంతిసేనామండలి నిర్ణయం

నాగపూర్, డిసెంబర్ 19 : చైనా-భారత దేశాలమధ్య సద్భావ సామరస్యాలను పెంపొందించేందుకు ప్రపంచంలోని అన్నిదేశాలకూ చెందిన శాంతి కాముకులతో ఢిల్లీనుంచి పెకింగ్‌కు 'స్నేహయాత్ర' జరిపించటానికి అఖిలభారత శాంతిసేనమండలి నిర్ణయించింది.

ఈ యాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ప్రపంచ శాంతి పటాలానికి శాంతి అహింసలకై పాటుపడే ఇతర ప్రపంచ సంస్థలనూ కోరటానికి కూడా ఈ మండలి నిశ్చయించింది.

అమెరికా శాంతివాదులలో ప్రముఖుడైన శ్రీ ఎ. జె. ముస్టె ఈ యాత్రను సూచించారనీ, సర్వసేవాసంఘం కార్యదర్శి తెలియజేశారు.

గోవా విమోచన వార్షికోత్సవాలు

పాంజిమ్, డిశంబరు 18: గోవా తొలి స్వాతంత్ర్య వార్షికోత్సవాలు నేడిచట రాత్రి 12.01 గంటలకు ప్రారంభమయ్యాయి' పాంజిమ్ పురవీధుల్లో 60 నిమిషాలసేపు టార్చిలైట్లతో పెద్దఊరేగింపు జరిగింది. 'భారతమాతకీజై' 'జైహింద్' నినాదాలతో మేళతాళాలతో ఊరేగింపు సాగింది.

జాతీయరక్షణ గోవా పౌరసంఘం ఈఊరేగింపును ఏర్పాటు చేసింది. గోవా జాతీయ నాయకులు పెక్కురుపంది ఊరేగింపు నాయకత్వం వహించారు.

ఇంతవరకు 2173 కోట్లు

భారత్‌కు అమెరికా ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: అమెరికా ప్రభుత్వం అర్థికాభివృద్ధికిగాను భారత ప్రభుత్వానికి ఇంతవరకు మొత్తం రు 2173.2 కోట్లు సహాయం చేసింది.

ఇందులో రు 1,099 కోట్లు రూపాయిల చెల్లింపు పద్ధతిపై ఋణంగా యివ్వబడ్డాయి. రు 223 కోట్లు 3½ శాతం వడ్డీను కూడ్చి తప్పక వడ్డీతీసుకుండా 40 ఏళ్ళ వ్యవధిలో డాలర్లలో చెల్లించే పద్ధతిపై యివ్వబడ్డాయి. రు 630 కోట్లు గ్రాంటుల రూపంలో యివ్వబడ్డాయి. ఆ ఋణాలను భారత్ రూపాయిలలో చెల్లించుకోవచ్చును' వాటిని అర్థికాభివృద్ధికి తిరిగి వాడుకోవచ్చును.

భారతదేశాభివృద్ధికి అమెరికా యిచ్చిన సహాయం బహుముఖంగా ఉన్నది.

పోర్చుగీసు వలసలు

పరిస్థితుల పరిశీలనకు సమితికి అధికారం

సమితి, న్యూయార్కు, డిశంబరు 18: అంగోలా, మొజాంబిక్‌లకు ఇద్దరు సమితి ప్రతినిధులను పంపాలనే అమెరికా ప్రతిపాదనను నిన్న పోర్చుగల్ ఆమోదించింది.

సమితి పరిశీలకులు అంగోలాలోగాని, మొజాంబిక్‌లోగాని లేక ఏ ఇతర పోర్చుగీసు వలసలోగాని స్వతంత్రంగా వర్తించవచ్చని, తమ ఇష్టంవచ్చిన వారితో మాట్లాడవచ్చని పోర్చుగీసు ప్రతినిధి డా. గారిన్ సమితికి తెలియజేశారు.

అంగోలాలో జరుగుతున్న యుద్ధాన్ని ముగింపుకు తెచ్చి తక్షణం ఆ వలసకు స్వాతంత్ర్యం లభింపజేయటానికి పోర్చుగల్‌పై ఆంక్షలతో సహా తగుచర్యలు తీసుకోవాలని సర్వ ప్రతినిధుల సభ నేడు భద్రతామండలిని కోరింది.

ఆగస్టులో వలసరాజ్య వ్యవహారాల ప్రత్యేక సంఘం ఆమోదించిన ముసాయిదాకు సవరణ ఈ తీర్మానం స్వల్పకాలం చర్చజరిగిన తర్వాత తీర్మానం ఆమోదింపబడింది. 57 మంది అనుకూలం 14 మంది ప్రతికూలంగా వోటు చేశారు. 18 మంది వోటింగ్‌లో పాల్గొనలేదు 21 రాజ్యాలు హాజరుకాలేదు.

అంగోలా ప్రజలను అణచివేయటానికి విని యోగించే ఎటువంటి సహాయాన్ని ముఖ్యంగా ఆయుధసహాయాన్ని పోర్చుగల్‌కు అందచేయరాదని తీర్మానం సభ్యరాజ్యాలను కోరింది. ఈ ప్రత్యేకాంశంపై వోటింగు జరపాలని ఇటలీ ప్రతిపాదన చేసింది కాని ఆ ప్రతిపాదన వీగిపోయింది.

సహించారు.

ఊరేగింపులో ఒకరు మోటారుసైకిల్‌పై పెద్దత్రివర్ణ పతాకాన్ని తీసుకుని వెళ్ళారు. కార్లు, సైకిళ్ళుకూడా ఊరేగింపులో పాల్గొన్నాయి. ఊరేగింపు పాంజిం పోలీసు స్టేషను కెదురుగానున్న ఆజాద్‌మైదాన్ స్క్వేర్‌వద్ద సమాప్తమయ్యింది. తిరిగి రేపు ఉదయం ఇదేస్థలంలో కలుసుకుని సచివాలయానికి ఊరేగి వెళ్ళటానికి వారు నిశ్చయించుకున్నారు. సచివాలయంలో రేపు పెట్టినెట్ గవర్నర్ పతాక వందన సమర్పణోత్సవంలో పాల్గొంటారు.

భారత్‌కు ఇచ్చే నిమిత్తం

కారిబో విమానాల అధికోత్పత్తి

కెనడా నిర్ణయం: భారత్‌కు హామీ: అమెరికాకు ఇచ్చినవిగూడా ఢిల్లీకే సప్లయి.

న్యూఢిల్లీ, డిసెంబరు 19 :

సరిహద్దు పరిస్థితి దృష్ట్యా భారత అవసరాలు తీర్చే నిమిత్తం కారిబో రవాణా విమానాల తయారీ మరింత శీఘ్రంగా జరిపించాలని కెనడా నిశ్చయించినట్లు తెలిసింది ఆ విధంగా న్యూఢిల్లీకి ఒక హామీనికూడా ఇచ్చడం జరిగిందట.

అమెరికా తన విమానజలాంతర్గాములు దేరంపుచ్చిన ఈ రకం విమానాలు కొన్నిటిని భారత్‌కు సప్లయి చేసేందుకు అమెరికా ఆమోదించినట్లు వార్త అందింది.

క్రొత్తగా ఏదయినా దాడిని చైనా జరిపితే త్రిప్కొట్టేందుకుగాను భారత్‌కు ఆయుధాలు, మందుగుండు సప్లయిచేసే విషయమై న్యూఢిల్లీ – అట్టావాలలో చర్చలు జరిగి వున్నవి.

కెనడాలో ఎయిరైన సంస్థ పేరిట ఒకప్పుడు భారత అవసరాలు తగినపికావు. అందువల్ల భారత్ కోరినవిధంగా ప్రత్యేక రకం మందుగుండు బట్వాడాచేసే ప్రయత్నాలు సాగుతున్నాయి. యూనిఫారాలు, స్టార్టు, సహా ఇతర సైనిక సామగ్రి ఆర్కిటిక్ – మోస్తరు వాతావరణ పరిస్థితులకు తగినట్టిది, త్వరలోనే అందజేయడం జరుగుతుందని కెనెడియన్ అధికారులు హామీ ఇచ్చారు.

కెనడా ఒప్పదం 6 డౌటాలను భారత్‌కు కానుకగా ఇచ్చినప్పటికి. కెనడా సహాయానికి సంబంధించిన ఆర్థిక వివరాలను ఉభయ ప్రభుత్వాలు చర్చిస్తున్నాయి.

ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ చవన్, కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా, పశ్చిమప్రాంత సైనిక దళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ దౌలత్‌సింగ్. వైమానిక దళాధిపతి చైఫ్-మార్షల్ ఇ. డబ్ల్యు. సింటోలతో కలిసి ఈ నెల 16 వ తేదీన లే పగరానికి వెళ్లి సైనిక ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న భారత జవానులను పరామర్శించారు.

దురాక్రమణలకు అన్యదేశాలలో ప్రమేయాలకుపీల్లేకుండా ధర్మసూత్రాలు

క్రోడీకరణకు సమితినిర్ణయం: వివిధరాజ్యాల సంబంధ సహకారాల వ్యవస్థీకరణ

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 19 :

వివిధ రాజ్యాలమధ్య సంబంధ సహకారాలను కట్టుదిట్టంచేసే అంతర్జాతీయ న్యాయసూత్రాల క్రోడీకరణకు ఐక్యరాజ్య సమితి ఆమోదించింది.

ఎలసలకు స్వాతంత్ర్యం ఇప్పించడానికి సంబంధించిన కార్యక్రమం తర్వాత సమితి ఇప్పుడు తలపెట్టిన ఈ కార్యక్రమం అతి ప్రధానమైనదిగా పరిశీలకులు భావిస్తున్నారు.

ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని సమితి నిన్న ఆమోదించింది.

ఈ తీర్మానం ముసాయిదాను సమితి తాలూకు ధర్మశాస్త్రసంఘం డిశంబరు 12 నే ఆమోదించింది. ఇందులో పాశ్చాత్యరాజ్యాల. కమ్యూనిస్టురాజ్యాల, తటస్థరాజ్యాల అభిప్రాయాలు సమన్వయ పరచబడినాయి.

వచ్చే సమావేశంలో ఈ తీర్మానాన్ని అనుసరించి వివిధరాజ్యాల విధులు బాధ్యతలు ఏమిటో పరిశీలన చేస్తుంది.

సమితి ఆమోదాన్ని పొంది, సర్వసభ్య సమావేశం పరిశీలనకు వచ్చే అంశాలలో ఈ క్రింది ముఖ్యవిషయంగూడా వుంది:

"అంతర్జాతీయ సమస్యలకు సంబంధించి సంతవరకు ఏ రాజ్యమూ ఆయుధబలాన్ని ఉపయోగించి ప్రమాదాన్ని తెచ్చిపెట్టరాదు. ఏ రాజ్యాంయొక్క ప్రదేశిక సమగ్రతకు; రాజకీయ స్వాతంత్ర్యానికి భంగం కల్గించరాదు. ఇతర రాజ్యాల అంతరంగిక విషయాలలో ఏ రాజ్యము కల్పించుకోరాదు."

ఈ ముఖ్యవిషయాలను గురించిన బాధ్యతలు, విధులు ఏమిటో సమితి వచ్చేసమావేశంలో చర్చిస్తుంది.

దక్షిణాఫ్రికాకు సమితి హెచ్చరిక

బ్రిటిష్ హైకమిషన్ ప్రాంతాలైన బసూటో లాండు, బెచువానాలాండు, స్వాజీలాండులను తమలో కలుపుకోకూడదని దక్షిణ ఆఫ్రికా ప్రయత్నిస్తే సమితి ధర్మప్రణాళికను భంగపరచడము, దురాక్రమణజరపడము అవుతుందని సమితి సర్వసభ్య సభ నేడు దక్షిణ ఆఫ్రికాను హెచ్చరించింది.

ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని సమితి 42-2 ఓట్లతో ఆమోదించింది.

దక్షిణ అమెరికాను అణ్వస్త్ర రహితమండలంగా ప్రకటించాలని బ్రెజిల్ తెచ్చిన తీర్మానంపై ఓటింగు 1963 లో జరిగే సమావేశందాకా వాయిదా వేయబడింది.

దక్షిణ అమెరికా రాజ్యాలన్నింటి మధ్య ఈ విషయంపై సంతానాలు జరిగేందుకు వీలుగా ఈ ఓటింగును వాయిదా వెయ్యాలని డొమినిక్ కోరింది.

పాలస్తీనా నిర్వాసులు

పాలస్తీనా నిర్వాసులకు సమితి 1965 జనవరిదాకా సహాయాన్ని సమకూర్చుతూవుండాలని సర్వసమితి సమితి రాజకీయసంఘం నిన్న 101-0 ఓట్లతో ఆమోదించింది.

తీర్మానంమీద ఇజ్రాయిల్, కామరూన్‌లు ఓటుచేయలేదు.

సమితిమీదగూడా సోవియట్ అగ్రహం

ఇరియన్‌నుంచి పోకపోతే సైన్యాన్ని దింపుతారట

జకర్తా, డిశంబరు 18 : వప్పందం చేసుకున్న వ్యవధిలోగా సమితి పరిపాలకులు పశ్చిమ న్యూగినీని వదిలిపెట్టి వెళ్ళకపోతే ఇండోనీషియా అయుధప్రయోగానికి కూడా పూనుకుంటుందని శ్రీ సుకర్నో తెల్పారని వార్తా సంస్థ వెల్లడిచేసింది.

భారత ఆల్జీరియాల ఆశయాలు అభిన్నం

బెన్‌బెల్లా స్పష్టీకరణ: సేన్‌చే అధికారపత్రాల సమర్పణ

ఆల్జీయర్స్, డిశంబరు 19: తాలుక్కా యిమ వలసలనిముక్తి, వర్ణవివక్షత, నిరాయుధీకరణ, శాంతి, సామ్యవాదాల పటిష్టీకరణ మొదలైన విషయాల్లో భారత ఆశయాలు, ఆల్జీరియా ఆశ్యాలు ఒకటేనని, ఆల్జీరియాప్రధాని యం. బెన్‌బెల్లా స్పష్టంచేశారు.

ఆల్జీరియాలో భారత రాయబారిగా నియుక్తులైన శ్రీ సమర్‌సేన్ తమ అధికారపత్రాలను నిన్న సమర్పించిన సందర్భంలో మాట్లాడుతూ ఆల్జీరియా ప్రధాని పై విధంగా తెలిపారు. మహాత్మాగాంధీకి జోహార్లు అర్పిస్తూ ఆరబ్‌దేశాలకు భారతదేశానికి పారంపర్యంగా వస్తున్న సఖ్యాన్ని యం. బెన్‌బెల్లా ఉగ్గడించారు.

రష్యావైముఖ్యం: సమితి నిర్ణయాన్ని అంతాపాలించాలి

జెనీవా, డిశంబరు 18: జెనీవా అణ్వస్త్ర నిషేధ చర్చల్లో వప్పందం కుదిరినా కుదరకపోయినా జనవరి 1 వ తేదీనుండి అణ్వస్త్ర పరీక్షలు నిలిపివేయాలంటూ సమితి సర్వప్రతినిధుల సభ నిర్దేశించిన హద్దును పాటించాలని నేడు రష్యా తెల్పింది,

దురాక్రమణదాడులకుహడలుగా సైనికవ్యవస్థ పునర్నిర్మాణం

రక్షణమంత్రి చవన్ ఉద్ఘాటన: ఇంకోసారి భారత్ వంచనకు పాల్గొనదని వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 18 : చైనాతోసహా మరే దేశమైనా భారత్‌పై దాడిజరిపే ఆలోచన చేసే వీలులేనంతగా భారత దేశాన్ని సైనికంగా, ఆర్థికంగా బలపరచవలసి యున్నదని నేడిక్కడ రక్షణమంత్రి, శ్రీ వై.బి. చవన్ వెల్లడిచేశారు.

ఆటోమొబైల్ విడిభాగాల వ్యాపారులు నుద్దేశించిమాట్లాడుతూ వారు భారత్ రెండోసారి వంచింపబడటానికి తావివ్వరాదని, భారత్ నేడు మేల్కొన్నదని, ఆ మెలకువ ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.

శత్రువును పారద్రోలటానికి దేశాన్ని సమాయత్తం చేయటంలో బాధ్యత ఒక్కసైనికులదేనని పారిశ్రామికవేత్తలు, కార్మికులు, వ్యాపారులపై కూడా ఉన్నదని వారు నిన్న వివరించారు.

ప్రారంభంలో ఆటోమొబైల్ వ్యాపారులు రక్షణనిధికి రు 2,17,551 ల చెక్కును శ్రీ చవన్‌కు సమర్పించారు.

అక్టోబరు 20,1962, నాటిఘటనుండి విడిభాగాల ధరలను పెరగనివ్వమని వారు మంత్రి సమక్షంలో వాగ్దానాలు తీసుకున్నారు.

1963-64లో ప్రణాళిక పెట్టుబడిపై చర్చలు

హైదరాబాదు, డిసెంబరు 18 1963-64 లో ప్రణాళిక పెట్టుబడిపథకాల్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చకు డిసెంబరు 22 న ప్రణాళికాసంఘం సంపోదారుడు శ్రీ శివ రామన్ హైదరాబాద్ వస్తున్నారు.

కేంద్ర సమాజసేవాసమంత్రి శ్రీ ఎస్. కె. డే కూడా ఈనెలలో హైదరాబాదురానున్నారు.

హైదరాబాద్, డిసెంబరు 19 : గోపాల్ మందిరంనుండి వెండి 'మకుటాలను' దొంగిలించిన నేరానికి 8 వ నెంబరు మాబాస్కెట్లు సప్లయిప్రసాద్‌కు అటువెంటనే కఠినశిక్ష విధించారు. నేరస్థునిపైన మరో మూడుకేసులు అమల్లోవున్నాయి.

శ్రీశైలం ప్రాథమిక చర్యలకుఢిల్లీఅనుమతి

మంత్రి అలగేశన్ ప్రకటన: ముంజూరుపై అనుమానం అనవసరమని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) మార్కాపురం, డిసెంబరు 19 :

"ఈ ఉదయం శ్రీశైలం డాం స్థలంచూశాను. ప్రాథమిక పనులు సాగిపోతున్నాయి. లాంఛనమైన మంజూరు లభించకపోయినా ఈ పనులు కానిస్తూ వుండవలసిందిగా మీ ముఖ్యమంత్రికి, నీటివనరుల మంత్రికి చెప్పివున్నాను. దాదాపు ఏడునుంచి పదేళ్ళవరకు పట్టే విద్యుచ్ఛక్తి ప్రాజక్టు నిర్మాణాన్ని నిలిపివుంచడంలో అర్థంలేదు. ప్రాజక్టు మంజూరు కాగల అవకాశాలుండేపక్షంలో ప్రాథమికమయిన పనులు చేస్తూ వుండమని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూనేవచ్చాం. ఈ ప్రాజక్టు మంజూరుకాదన్న అనుమానం, సందేహం, ఎవరికీ వుండవలసిన పనిలేదు." అని కేంద్ర నీటివనరుల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నిన్న శ్రీశైలంవద్ద దేవస్థానంవారి స్వాగతపత్రానికి సమాధానంగా తెలియజేశారు.

అధ్యక్షతవహించిన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీశైలంప్రాజక్టు పూర్తికావడంతో శ్రీశైలం ఒక పట్టణంగా రూపొందగలదన్న ఆశాభావం వెల్లడించారు. ఇష్టం వచ్చినట్లు ఎక్కడబడితే అక్కడ భవనాలు కట్టనివ్వరాదని, ఒకపథకం రూపొందించి ఖచ్చితంగా అమలు జరపాలని దేవస్థానంకు సలహాఇచ్చారు. అక్రమణ దారులను, అవసరమైన నిర్మాణాలను ఆ తరువాత పట్టుకోవడం చాలా కష్టమైపోతుందని హెచ్చరించారు. "సరియైన పథకం రచించి జాగ్రత్తగా అమలు చేస్తే, గుంటూరునగరంనుంచి మురుగునీరు మెయిన్‌రోడ్డు మీదకు రాకుండా వుండేది. ఆలయాలచైనా కక్కూసులు నిర్మించకుండాను వుండేవారు." అని వివరించారు. యాత్రీకులకు ఎక్కువ సౌకర్యాలు కలిగించడంవల్ల సంతృప్తి ప్రకటించారు.

ధర్మదాయాల కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య స్వాగతపత్రం సమర్పిస్తూ శ్రీశైలక్షేత్ర పవిత్ర సంప్రదాయాలను ప్రస్తావించారు. శ్రీ అలగేశన్ మైక రవాణా మంత్రిగావున్నప్పుడు శ్రీశైలం రోడ్డు నిర్మాణానికి రు 20 లక్షలు మంజూరుచేసినందుకు తమ కృతజ్ఞత వెల్లడించారు. నీటి సరఫరా విద్యుచ్ఛక్తి లోపాలు నివారించవలసిందిగాకోరారు. మలేరియా ఇంకా ప్రజలలోందని నిరోధచర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజల విద్యుత్‌ప్రాజక్టు ప్రారంభిస్తున్నందుకు ప్రభుత్వాన్నభినందించారు.

శ్రీ అలగేశన్ తమకు జరిగిన సత్కారానికి కృతజ్ఞత తెలిపారు. శ్రీ శైలంను గొప్ప యాత్రా క్షేత్రంగా చేసేందుకు కమీషనరు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ చేయవలసిందింకా చాలావున్నదన్నారు. ఇది పవిత్రస్థలమేగాక, కేంద్రస్థానంలోవున్నందున ఇక్కడ కృష్ణపై "డాం" నిర్మాణం తగివున్నదన్నారు. ఇక్కడి నుంచి రాష్ట్రంలో ఏమూలకయినావిద్యుత్తును తీసుకుపోవచ్చునని చెప్పారు. మరీ దూరప్రాంతాలనుంచి తీసుకొస్తే కొన్ని నష్టాలు వుంటాయని, కనుక శ్రీశైలంవద్ద విద్యుచ్ఛక్తి ప్రాజక్టునిర్మిస్తే దానిని స్టేట్ "గ్రిడ్"కు ముడిపెట్టినట్లయితే తగ్గించవచ్చునని తెలిపారు. అత్యవసరపరిస్థితి ఏర్పడిన ఈ సమయంలో ఇది అంధ్రకేగాక దేశం మొత్తానికే ప్రయోజనకరమన్నారు. ఈ ప్రాజక్టు వీలయినంత త్వరలో అమలు జరిగేట్లు చూస్తామన్నారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖామంత్రి చాలా సమర్థులని ఎట్టి అవరోధాలనయినా తొలగించి వేయగలరని త్వరలో ప్రాజక్టులు మంజూరు అయ్యేట్లు చూడగలరని తమ విశ్వాసం వెల్లడించారు. ఇట్టి విద్యుత్కేంద్రాలకు పునాదివేయడం ద్వారా, సత్వరమే పూర్తి చేయడంద్వారా జాతిబలాన్ని నిర్మించాల్సి వుంటుందని సూచించారు. ప్రస్తుత అత్యవసర కాలంలో విద్యుచ్ఛక్తి ప్రాజక్టుల నిర్మాణఖర్చులో తగ్గించడం అంటూ వుండదని స్పష్టంచేశారు అనుకున్నదానికంటె ముందుగానే నిర్మించడంవల్ల ఆదాయం త్వరగా వస్తుందని చెప్పారు. శ్రీశైలం చిన్న "తిరుపతి"గా కన్పిస్తుందని, ఏడాది పొడవునా యాత్రికులు వస్తూవున్నారని సంతృప్తి వెల్లడించారు. తిరుపతి—శ్రీశైలం బస్సు మార్గం ఏర్పడినందుకు తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అఖాకారిని, దేవాదాయ కమీషనరును అభినందించారు. భావనారాయణస్వామి సత్రానికి తాము ప్రారంభోత్సవం చేసే అవకాశం పొందినందుకు హర్షం వెలిబుచ్చారు. దేశమంతటా సత్రాలు, విద్యాసంస్థలు, వెలకొట్పుతున్నందుకు తిరుమలై దేవస్థానాన్ని మెచ్చుకుంటూ, శ్రీశైలం, భద్రాచలం, అలంపూర పునరుద్ధరణకు కమీషనరు చేస్తున్నకృషిని హర్షించారు. అమెరికా సహాయంతో కొత్తిగూడెంవద్ద ధర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణంవల్ల భద్రాచలం అభివృద్ధిగాంచగలదన్నారు. తృతీయప్రణాళికాకాలంలో ఆంధ్రలో విద్యుచ్ఛక్తి కొరత చాలావరకు తీరగలదని, అనేకపథకాలు చేపట్టారనిచెప్పారు. ఆలయాలు మనసంస్కృతిని చాటుతున్నవని వాటిని సర్వదా సరియైనస్థితిలో వుంచాలని చెప్పారు.

చైనాదాడి ప్రస్తావిస్తూ ఈవిషమ పరీక్షను భారతదేశం ధైర్యంగా ఎదుర్కోగలదన్నారు.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, డిసెంబరు 19 : ప్రణాళికలమంత్రి డా॥ యం చెన్నారెడ్డి 20 వ తేదీన నిమూనములో మద్రాస్ వెడతారు. జోనల్ సమావేశములో పాల్గొని మర్నాడు రాత్రికి తిరిగివస్తారు. 27 ఉదయం తాండూరువెళ్ళి 29 రాత్రికి తిరిగివస్తారు.

రాష్ట్రపతి

బొంబాయి, డిశంబరు 19 : రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ రేపు ప్రాతఃకాలం ఢిల్లీనుంచి రాక్కడికి నిమూనములో వస్తున్నారు. రాష్ట్రపతిపదవిని అధిష్ఠించినతర్వాత వారు ఇక్కడికి రావటం ఇదే ప్రథమం.

మీ కృషి యుద్ధ కృషియే

సోవా
సెంట్రిఫ్యూగల్ పంప్ సెట్లు
అమ్మకమునకు ఏజెంట్లు కావలెను
• నీటి వేగమును కొంచెము కొంచెముగా మార్చునే మృదువుగా తొడునట్లు తయారింపబడినది.
• శ్రేష్ఠమైన తరహా నిర్మాణపై తయారింపబడినప్పుడు ఒక్కొక్క దశయందును బాగుగా పరిశోధింపబడు చున్నది.
• నాణెమైన స్పేర్ పార్ట్స్ వెంటనే దొరుకును.
వివరములకు
సోవా ప్రైవేట్ లిమిటెడ్
కునియముత్తూరు,
కొయంబత్తూరు-8.

ప్రకటన

వెల్లూరుజిల్లా, కావలి తాలూకా బి క్లాస్ రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ జనరల్ బాడి సమావేశం తే 23-12-62 మధ్యాహ్నం గం. 3 లకు కావలి, కన్యకా పరమేశ్వరీ దేవాలయం ఆవరణంలో జరుపబడును గాన వైద్య సభ్యులందరు హాజరు కావలెనని కోరుచున్నాము ఎం వి కృష్ణశాస్త్రి, సెక్రటరీ.

సి.పి.డబ్ల్యు.డి., హైదరాబాద్

తెనాలిలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనము విస్తరింపజేయుటకై పిడబ్ల్యుడిలంగీకారము మరియు అర్హతగల కంట్రాక్టర్లు, రైల్వేలు, ఎంఇఎస్ మరియు రాష్ట్రపభుత్వ డబ్ల్యు డి సర్టిఫికేట్లలో కంట్రాక్టర్ల వద్ద సంబంధిత రాష్ట్రపతి తరఫున ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, పోస్టల్ & టెలిగ్రాఫు డివిజను, సిడబ్ల్యుడి, సుల్తాన్‌బజార్, హైదరాబాదువారి చేత సీలువేయబడిన అయిటం రేటు టెండర్లు తేది 5-1-63 మ॥ 3 గంటలవరకు అందుకొనబడును ఎస్టిమేటు సొమ్ము రు 65622 ఎర్నెస్టు సొమ్ము రు 1,641 టెండర్లు అదేరోజు మ॥ 3-30 గంటలకు తెరువబడును ఎర్నెస్టు సొమ్మును స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్టుచేసి చలాను రసీదును టెండరులో పంపవలెను టెండరుఫారం షరతులకు రు 5/-(తిరిగి యివ్వబడదు) చెల్లించి ఎస్ లిస్ట్‌మెంట్ మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు దాఖలుచేసి అసిస్టెంటుఇంజనీరు, పి & టి సబ్-డివిజన్, సిపిడబ్ల్యుడి విజయవాడవారి ఆఫీసులో తేది 3-1-63 ఎరుపు అన్ని పనివేయుదినములలో పొందవచ్చును హైదరాబాదువారి చేత సీలువేయబడిన టెండర్లు అంగీకరించబడవు

DA-969(28)/62

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాదు-దక్కన్‌లోతేదీ 1963 ఫిబ్రవరి 11&12 లలో రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజి, డేరాడూన్ (పూర్వపు సైనిక్ స్కూలు) నందు ప్రవేశముల విషయమై.

రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజి, డేరాడూన్‌నందు బాలురు ప్రవేశించుటకై రాబోవు పరీక్షలు హైదరాబాదు - దక్కన్‌లో తేది 1963 ఫిబ్రవరి 11,12 తేదీలలో సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్, హైదరాబాదు-దక్కన్ వారిచేత జరిపించబడు నని తెలియచ్చదమైనది. ఈపరీక్షలో వ్రాతపరీక్షయు, వైద్యక పరీక్షయు రెండుచేరియుండును

తమ తల్లిదండ్రులు లేక పోషకులు సాధారణముగ ఆంధ్రప్రదేశములో నుండునట్టి అభ్యర్థులు దరఖాస్తులను (దూప్లికేటులో) నిర్ణీత ఫారములమీద సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదు, దక్కన్‌వారికి తేది 1963 జనవరి 15 లోగా పంపవలెను వీటితో కావలసిన సర్టిఫికేట్లు జతపర్చి పంపవలెను. ఆర్.ఐ ఎం సి.లో ప్రవేశము గోరువారు తేది 1963 జూలై 1కి, 11 సంవత్సరాలకు తక్కువగాకయు, 12 సంవత్సరాలకు మించని వారుగాను వుండవలెను వయోపరిమితులలో సడలింపులులేవు షెడ్యూల్డు కులము మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు సంవత్సరపు ఫీజు రూ 1500/- బదులు రూ.750/-ఛార్జీలు తగ్గింపు చేయబడును

దరఖాస్తు ఫారములు, క్వెశ్చనింగు కోర్సు, ప్రశ్నలమూనా కాగితములు వగైరాలకు, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్, జాంబాగ్, హైదరాబాదు-దక్కన్ వారికి దరఖాస్తు చేసి పొందవచ్చును.

ప్రకటన

ఇంగ్లీషులో జనరల్ నర్సింగ్ శిక్షణలో ప్రవేశానికై స్త్రీ అభ్యర్థినులనుంచి నిర్ణీత ఫారములలో దరఖాస్తులు 31-12-62తేదీలోపుగా విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆస్పత్రి, హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, కర్నూలులోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల సూపరింటెండెంట్లచే స్వీకరించబడును

మెడికల్ సర్వీసుల డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ - దక్కన్‌కు పంపే దరఖాస్తులు పరిశీలింపబడవు

అర్హతలు ఈ నర్సింగ్ శిక్షణలో ప్రవేశానికి కనీస విద్యార్హతగా ఎస్ ఎస్ ఎల్ సి, హెచ్.ఎస్ సి., మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి

శిక్షణలో ప్రవేశించేనాటికి అభ్యర్థినుల వయసు 17 సంవత్సరాలకు తగ్గకుండా 30 సంవత్సరాలకు మించకుండ ఉండాలి.

గమనిక అవివాహితులు, ఎట్టి ఆడ్డంకులు లేని వితంతువులు మాత్రమే దరఖాస్తులు చేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభ్యర్థినులకు ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది

నిర్ణీత దరఖాస్తు ఫారాలు, ప్రాస్పెక్టస్‌లను పైన తెలిపిన శిక్షణ సంస్థల అధిపతుల నుంచి పొందవచ్చు దరఖాస్తుఫారాలకు పెట్టుకొనే దరఖాస్తులలో వయసు, విద్యార్హతలను తెలుపుతూ సొంత చిరునామాగల 4" × 10" సైజు కవరుపై తగినన్ని స్టాంపు అంటించి (25 న.పై) పంపాలి అభ్యర్థినులు దరఖాస్తుఫారం ఖరీదుక్రింద రూ 0-25నపై, లను ప్రభుత్వ ట్రెజరీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 'AXIII మెడికల్—జె మిసెలేనియస్' పద్దుక్రింద చెల్లించి నదరు చలానాను - నిర్ణీత ఫారాలపై పెట్టకపోనే దరఖాస్తుతోపాటు పంపాలి అవిధంగా చలానాను పంపని అభ్యర్థినుల విజ్ఞప్తులు నిరాకరింపబడగలవు.

దరఖాస్తు ఫారాలను అవసరమైన సర్టిఫికెట్లతో అభ్యర్థినులు ఎక్కడ శిక్షణ పొందగోరుచున్నారో ఆ శిక్షణ సంస్థల అధిపతులకు పంపాలి

సం॥ జె ఎస్ రావు,
మెడికల్ సర్వీసుల డైరెక్టరు

కోరుకొండ సైనిక పాఠశాల

గవర్నర్ శ్రీనగేష్ సందర్శన

విజయనగరం, డిసెంబరు 17 ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సర్ ఎం శ్రీనగేష్ 10 వ తేదీ కోరుకొండ సైనిక పాఠశాలను సందర్శించారు పాఠశాలపక్క గవర్నర్ చూపరులకు ప్రిన్సిపాల్ శ్రీ టి డి లక్ష్మణ్, శ్రీ టి వి సంబూల్ ప్రసంగం చేస్తూ విద్యార్థుల సైనిక నిర్వాసములపై తీసిన తరువాత, విద్యార్థులు విద్యాయిలు సమావేశంలో ప్రసంగిస్తూ, చైనా దురాక్రమణను భారత్ ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ వివరించారు విద్యార్థులు, ఉపాధ్యాయులు యిచ్చిన విరాళాలు మొత్తం రు 3 లేలు రక్షణ నిధికిగాను సమర్పించారు

సంఘసేవచేసే స్త్రీల కీర్తి గొప్ప అవకాశం

గవర్నర్ నటిమణి శ్రీమతి రాజకుమారి శ్రీనగేష్ మహిళా సమావేశంలో ప్రసంగిస్తూ, సాంఘిక సేవానక్తి గల పనులకు నేడు గొప్ప అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని జారనిడకుండా ఉపయోగించుకుని ముందుకొచ్చి దేశరక్షణ కార్యక్రమంలో పాలు పంచేయాలన్నారు (స్వ వి)

గుంటూరు

గుంటూరు, గుంటూరు మున్సిపల్ ఉద్యోగులు రు 575 లు, రాష్ట్రపతి విద్యాలయం బాల బాలికలు రు 100 లు దేశరక్షణనిధికి విరాళం ఇచ్చారు ప్రతినెలా ఒక కోటి విలువకు పక్షణ జాబ్లు అమ్ముడుపోయేట్లు చూడేందుకు రు 10 లక్షలు విరాళాలు వసూలు చేసేందుకు భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య నిర్ణయించుకున్నది (స్వ వి)

'నాలుగిళ్ళ చావిడి' నాటక ప్రదర్శనం

మద్రాసు, డిసెం 19 ఆంధ్ర ఆర్టువారు డిసెంబరు 23 వ తేదీ ఆదివారంసాయంత్రము 6 గంటలకు త్యాగరాయనగర్, వాణీ మహాల్‌లో 'నాలుగిళ్ళ చావిడి' నాటకమును ప్రదర్శిస్తారు. రచన, దర్శకత్వం శ్రీ రావి కొండలరావు.

చోడవరం సహకార పంచదార ఫ్యాక్టరీ, గోవాడ, విశాఖజిల్లా

ప్రారంభోత్సవం

గోవాడ గ్రామములో స్థాపించబడిన చోడవరం సహకార పంచదార ఫ్యాక్టరీ **1962 డిసెంబర్ 21-వ తేదీ** ఉ॥ 10-30 నిమిషములకు ప్రారంభోత్సవం జరుపబడునుగాన ఆ సమయమునకు దయచేసి కార్యక్రమము జయప్రదముగావింప కోరుచున్నాము

పి. ఎల్. నరసింహరాజు,
అధ్యక్షులు, డైరెక్టర్లు.

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్నం (ఆ. ప్ర)

ఎ. యమ్ ఐ. శె సెక్షన్‌కి సివిల్ అండ్ మెకానికల్

అనుభవశాలురైన అధ్యాపక బృందముతో మితవ్యయముతో సంపూర్ణ తరీఫీదు ఇవ్వబడును లేబరేటరీ వర్క్‌షాపు,సర్వేట్రయినింగు, హాస్టలు వసతులు కలవు తదుపరి సెషన్ 17-1-1963న తెరువబడును ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములకు25 వ పై పంపవలెను

యస్.టి జ్ఞానప్రకాశము ప్రిన్సిపాల్.

టెండరు నోటీసు

ఈ మునిసిపల్ పరిధిలోని వీధులు, లారీ తారు పనులు సుమారు రు. 58,480/- లకు విలువగలవి చేయుటకుగాను సీలువేసినటెండర్లు ఈ క్రింద పంతకముచేసినవారికి 27-12-62 ఉ॥ 11 గంటలవరకు తీసుకొనబడి, అదేరోజు మ॥ 11-30 గంటలకు తెరువబడును

పనుల వివరములు మొదలగునవి ఆఫీసు పని వేయువేళలలో వర్క్లిక్‌వర్క్స్ సూపరింటెండెంటు గారినుండి తెలుసుకొనవచ్చును

(సం) పి బాలకృష్ణారావు,
తాడేపల్లిగూడెం } కమీషనర్,
15-12-62 } మునిసిపల్ ఆఫీసు.

టెండరు నోటీసు

1962-63 సంవత్సరాలకు గవర్నమెంటు ప్రెస్, మద్రాసు టిక్కెట్ ప్రింటింగ్ మెషిన్లకు రీల్‌కాగితముల సరఫరాకు టెండరు పిలియనై—

60 టన్నుల టిక్కెట్ ప్రింటింగ్ కలర్ రీల్‌కాగితముల సరఫరాకు తేది 15-1-63 మ॥ 3 గంటలవరకు దిగువసంతకపుదారునిచేత సీల్డు టెండర్లు కోరబడుచున్నవి రీళ్ళ స్పెసిఫికేషన్ వగైరాల పూర్తి వివరాలకు తేది 1962 డిసెంబరు 19, పార్టు—III, ఫోర్టు సెంట్ జార్జి గెజెట్‌ను చూడండి లేక దిగువసంతకపుదారునికి వ్రాయండి

సి డి జానకిరామన్,
కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్,
15-12-62 — మద్రాసు-1

కర్నూలు జిల్లాజడ్జి కోర్టులో O P. No. 55/1962

ఎద్దుల శివశంకరరెడ్డి, సా॥ ఆర్లగడ్డ, అర్జీదారు

సై అర్జీదారు లేటు ఎద్దుల పుల్లారెడ్డి తాలూకు సంధ్యా స్టేట్ బ్యాంకులో యుండిన మొత్తమన్ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు రిక్లయిమ్ చేసుకొనుటకు తనకు వీలుపడకాలం చెందవలయునని వార్సు సర్టిఫికేటు ఇప్పించవలయునని అర్జీ దాఖలు చేసినాడు వాయిదా 24-12-62 తేదీన చేసినారు అక్కడివారు తెలుపుకోవలసినది

(సం) పి ఆర్ కృష్ణారెడ్డి,
కర్నూలు, } ఎం ఏ, బి ఎల్
17-12-62 } అర్జీదారు అడ్వకేటు

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిసెంబర్ 19

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్ హైదరాబాదు

1	సన్నబియ్యం	60/75
2	దొడ్డుబియ్యం	44,46
3	అక్కుల్కోటబియ్యం	55/58
4	సంబరు 19 బియ్యం	46 50/53
5	గొటిబియ్యం	42 00
6	నెం 24 బియ్యం	64 65
7	ఎస్ కె కే బియ్యం	62 00
8	కుసుమ బియ్యం	58 59
9	కె 12 బియ్యం	62 00
10	ఢిల్లీ భోగాలు బియ్యం	59 00
11	తెల్ల జొన్నలు	53 50/56
12	వాష్ జొన్నలు	38/45
13	ఎర్ర జొన్నలు	35/37 00
14	ఎనుము	145/163
15	కందులు	55/57
16	ఎర్ర కందులు	52/54
17.	పెసలు	46/48
18	మినుములు	60/64
19.	లంకలు	
20	శనగలు	49/50
21	ఉలవలు	36/37 25
22	బెర్రెము	55/64 25
23	మిరప	190/250
24	చింతపండు	60/110
25	ఉల్లిగడ్డ	18/25
26.	గోధుమలు	60/75
27	ఎర్ర గోధుమలు	
28	ఒక్క గోధుమలు	
29	కుసుమలు	56/62.50
30	నువ్వులు	90/110
31	ఇలాతి పలుకు చిన్నవి	59/71
32	ఇలాతి పప్పు పెద్దది	85/93
33	ఆముదాలు	54/58
34.	పత్తి గింజలు	37/39
35	నూనె	16 25/16 37
36.	పెద్ద కందిపప్పు	73/75
37.	చిన్న కందిపప్పు	64/68
38	పెసరపప్పు	82/86
39	శనగ పప్పు	64/65
40	ఏర శనగ పప్పు	52/58
41.	మినపప్పు	72 73
42	లంక పప్పు	48/52
43	ధనియాలు	50/55
44	ఇలాతికాయలు	

బంగారు మార్కెట్

హైదరాబాదు, డిశంబర్ 19 సమ్రుదాల రాఘవులుగారి వంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1.	బంగారం (10 గ్రాములు)	115 00
2	అశోకచీవల(10 గ్రాములు)	115 25
3,	నగరు (1 నగరు)	88 00
4.	వెండి100తులాలు(1 కిలో)	210 00
5	వెండి చిల్లర తులం (10 గ్రాములు)	2 17

మద్రాసు

మద్రాసు, డిశంబర్ 19.

నగరము		
	(8 గ్రామ్‌లు)	రు. 91 00
మైసూరు బంగారం		
	(10 గ్రామ్‌లు)	రు 117 50
మూసా బంగారం		
	(10 గ్రామ్‌లు)	రు 115 50
వెండి దిమ్మెలు రెడి		
	(1 కిలో గ్రాం)	రు 214 00
వెండి చిల్లర ధర		
	(10 గ్రామ్‌లు)	రు 2.20
చక్కెర		
పారి	100 కి. గ్రాములు బస్తా రు	110-31టు111-31

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యం ఎ

రెడి	రు.	163-00
	326 80 కిలోగ్రామ్	
తిరువత్తూరు	రు	155 00
	(80 కిలోగ్రామ్)	
వేరుశనగకాయలు (మేలురకం వంట)		
వేసవిపంట		68/71
	(16 5 కిలోగ్రామ్)	
క్విండ్ యం యస్.	రు.	51—00
ఆరోవ్	రు	50—00
రాజా	రు.	50—00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, డిసెంబర్ 18 మార్చి నాయిదాధరలు ఈనెల ఇలా వున్నవి :

ప్రారంభం ధర	34 36
ముగింపు ధర	34 41

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిశంబర్ 19.

వెండి రెడి	రు	210.60
బంగారం	రు.	113 00
నవ్‌రెడి	రు.	89 00

బంగారం వాయిదా వ్యాపారం నిషేధించబడినది

జాతీయరక్షణనిధికి స్త్రీల హాకీ ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 ఈ జాతీయ రక్షణనిధికోసం స్త్రీల హాకీ ఆటల ప్రదర్శనలు ఏర్పాటవుతున్నాయి రాష్ట్రపతి XI, ప్రధాని XI జట్టులు ఈ ఆటలలో పాల్గొంటారు ఈ ఆటలు బెంగుళూరు (డిశంబర్ 21), మద్రాసుడిసెంబర్22 24),బెటుల్(డిశంబర్ 28) ఇటార్సీడిసెంబర్29కాందూర్ (డిశంబర్ 30, 31) కాన్పూర్ (జనవరి 2), లక్నో (జనవరి 3),ఢిల్లీ (జనవరి 5, 6) లలో జరుగుతాయి.

క్రీడారంగం

పాఠశాలల క్రికెట్ పోటీలు

డిసెంబర్ 23 న కేరళతో ఆంధ్ర : త్రివేండ్రంకు ఆంధ్రజట్టు ప్రయాణం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిశం 19 కేరళరాష్ట్రపాఠశాల క్రికెట్ టీములో ఆటలకుగాను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పాఠశాలల టీము ఇవ్వాళ త్రివేండ్రంకు బయలుదేరుతున్నది

ఈ ఆటలు డిశంబరు 23 నుంచి జరుగుతాయి

టీముతో మేనేజర్ శ్రీ ఎన్. వి ఎస్ రామారావు, మేజర్ శ్రీ బాలకృష్ణమూర్తి బయలుదేరుతున్నారు

టీములో ఈక్రిందివారు వున్నారు కె ప్రభాకర రామమూర్తి (కెప్టెన్), ఎన్ సుబ్బారావు, బి రామకృష్ణ, కె వెంకటేశ్వర రావు, కె ఎస్ వెంకటేశ్వర్లు, పి నారాయణ స్వామి, ఆర్ వి వి కె ప్రసాద్, ఎం. ఎస్ జగదీశ్‌ప్రసాద్, కె బాలాజీరావు, ఆర్ విజయ కుమార్

జి. ఖానాక్లబ్ ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, డిశం 14 జింఖానా క్లబ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో స్టేట్ బ్యాంకు రిక్రియేషన్ క్లబ్బు ఫైనల్సులో ప్రవేశించింది

మద్రాసులో బాస్కెట్ బాల్ ఆటల పోటీ

మద్రాసు, డిశంబరు 18 డాయు కృష్ణారావు స్మారక బాస్కెట్‌బాల్ టూర్నమెంట్లు డిశంబరు 26 నుంచి జరుగుతాయి ఫైన్‌కై బాస్కెట్‌బాల్ క్లబ్బు వారు శ. పోటీలు నిర్వహిస్తున్నారు ఆంధ్ర, మైసూరు, కేరళ రాష్ట్రాలనుంచి టీములు ఈ పోటీలో పాల్గొంటాయి.

ఓసూనారు అవజయం

వెల్లింగ్టన్, డిశం 17. న్యూజిలాండ్ టెస్టిన్ ఆటగాడు ఐ వై. క్రూకెడన్, మెక్సికో ఆటగాడు ఓసూనాను ఇక్కడ జరుగుతున్న టెన్నిస్ ఆటల్లో మాటిపెట్లలో ఓడించాడు.

జాతీయ ఫుట్‌బాల్ టూర్నమెంట్లు ఢిల్లీ-బెంగాల్ జట్టులు

మద్రాసు, డిశంబరు 18 బెంగుళూరులో జరగనున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టూర్నమెంట్లకు ఢిల్లీ, బెంగాల్ జట్లు నిర్ణయమైనాయి

ఢిల్లీజట్టు నర్‌వన్‌కుమార్ (కెప్టెన్), గోల్ కీపర్లు పి ద త్రా, పి. చక్రవర్తి, కాల్స్-బి బి సు బ్బు, సి. బాబు' బలదేవ్‌రాజ్ పి పి మెహతా, హాఫ్‌బాక్స్-గిర్‌ధర్‌లాల్, అశ్విన్‌కుమార్, నరేందర్‌కుమార్, కె. సి బోస్, ఫార్వర్డ్స్-మొహమ్మద్ అహ్మద్, షజ్జాల్ అష్రఫ్, మహమ్మద్ ఇక్బాల్, సర్జన్‌కుమార్, చమన్‌లాల్, దుర్గాప్రసాద్, బి ఎస్ చౌహాన్ అధ్యాపకులుగా వస్తారు.

బెంగాల్ టీములు -చుబీగోస్వామి(కెప్టెన్) గోల్‌కీపర్లు - తంగరాజ్, ఏ. బోస్, బేల్స్-టి ఏ రహ్మాన్, ఎం బెనర్జీ, ఎస్ సిన్హా, స్టాపర్ బాక్స్-అరుణీ ఘోష్, చందన్‌బెనర్జీ, హాల్స్-కెంపయ్య, రాంబహదూర్, బిద్యుత్ మజుందార్, ఫార్వర్డ్స్-దేవుదాస్, ఎస్ నంది ఎం. పురకాయస్థ, బలరాం, చుబీగోస్వామి' అరుమేనగం, ఎస్. ఛటర్జీ, బాలా.

వెంకటగిరి బ్లాకుస్థాయి రక్షణ సంఘం

కలెక్టరుచే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిశంబర్ 18 వెంకటగిరి సమితిలో బ్లాకుస్థాయి రక్షణసంఘానికి నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ రాజగోపాల్ యీ నెల 15 వ తేదిన ప్రారంభోత్సవం చేశారు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్ చంద్రశేఖరరెడ్డి, గూడూరు సబ్-కలెక్టరు యీ సంఘం ప్రారంభోత్సవానికి హాజరయినారు.

ఈ సందర్భంగానే వెంకటగిరిలో, కలెక్టరు భార్య శ్రీమతి జయలక్ష్మి రాజగోపాలన్ అధ్యక్షతన మహిళామండలి సమావేశం జరిగింది రు 116 లు నగదు, ఒక ఉన్నిరగ్గు జవాన్లకు ఉపయోగార్థం మహిళామండలి వారు సమర్పించారు కలెక్టరు మహిళామండలి కార్యకలాపాలను ప్రశంసిస్తూ, జిల్లాలో సైనికులకు గానుగర్గును విరాళంగా యివ్వడం బహుశా మనిలన్నారు జ్యోతి మహల్‌టాకీస్ యిచ్చిన రు 1014 రూపాయల రక్షణ నిధికి యిచ్చారు వెంకటగిరిలో వెంకటేశ్వరప్రెస్ ప్రొప్రైటర్లు శ్రీ బి రుబ్బారయలు, శ్రీ ఎం వెంకటయ్యగార్లు రు 1001 లు ఇచ్చారు జిల్లాలోని సినిమా హాల్స్ యజమానులందరూ, వెంకటగిరిలోని సినిమాహాలుల యజమానులు స్వచ్ఛందంగా చేసిన కృషికి చిరకాలం వారిని జిల్లాపరిషత్ అధ్యక్షులు ప్రశంసించారు రక్షణసంఘం సమావేశం వెంకటగిరి బ్లాకుస్థాయి రక్షణసంఘం సమావేశాలలో వెల్లడించారు.

శ్రీశైలం ప్రాజెక్టు

ప్రభుత్వంచే ఆనకట్టపడ్డ ప్రాథమిక ఏర్పాట్లు

మార్కాపురం, డిశంబరు 17 శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు ఎనుములకు సంబంధించిన ఎత్తిపోతలకు చెందిన సూపరింటెండింగ్ యింజనీరు కార్యాలయం ఈ నెలారంభంనుంచి ప్రాజెక్టు కాలనీలో పనిచేస్తున్నది నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు చెందిన శ్రీ వారిరెడ్డి సూర్యనారాయ చార్లీతో సర్కిల్ పనిచేస్తున్నది దీనిక్రింద రెండు ఎగ్జిక్యూటివ్ యింజనీరు డివిజన్లు పనిచేయుచున్నవి లోగడ కట్టడమలు రోడ్లుపనులు చూచుచున్న డివిజనుకు తోడు ఆనకట్ట స్థలమున డ్రిల్లింగు, సీటిసర్వేయింగు వగైరా ప్రాథమిక పనులు పూర్తిచేస్తారు

ప్రస్తుతమున్న విద్యుత్ సర్వేయిస్తాసే 1000 కిలోవాట్లు సర్వేయిచేయగల యంత్రములు స్థాపించారు తుంగభద్ర విద్యుత్ సర్వేయి 4, 5 నూనములలో గాని రాదు ప్రాథమిక పనులు సాగించుటకు 1000 కిలోవాట్ల సర్వేయి ఏర్పాట్లుచేస్తున్నారు,

దేవస్థానమువారు ప్రాజెక్టు కాలనికి ఒప్పులకు రాకపోకల సౌకర్యముచేసారు

కొన్నాళ్ళకు ప్రాజెక్టు ఒక ప్రత్యేక ఛీఫ్ యింజనీరు క్రింద పనిచేయగలదని ప్రస్తుతము నాగార్జున సాగరు ఛీఫ్ యింజనీరు అజమాయిషీలో ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్నారు ప్రభుత్వము శంమధ్యన కేటాయించిన 65 లక్షలలో విద్యుత్‌సర్వేయికి 15 లక్షలు పోను మిగత 50 లక్షలలో కూడ విశేషద్రవ్యము రకరకాల పనులకు వెచ్చించారని ప్రాజెక్టు పనులకు చెందిన సాధికారులు తెలిపారు

విజయవాడనుంచి మంగళగిరికి బస్సులు

రోజువారీ ట్రిప్పులహెచ్చింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 18 విజయవాడ, మంగళగిరిమధ్య అదనంగా 6 బస్సు ట్రిప్‌లను రోడ్డురవాణాసంస్థ యిటీవల ప్రవేశపెట్టింది ఇప్పుడు మంగళగిరికి పోయే బస్సులు విజయవాడలో ఉదయం 8, 9-30, 11 గంటలకు, మధ్యాహ్నం 1, 2-30 గంటలకు, సాయంత్రం 4 గంటలకు ఉంటవి అదేవిధంగా మంగళగిరినుండి ఉదయం 8-45, 10-15, 11-45 గంటలకు, మధ్యాహ్నం 1-45, 3-15 గంటలకు సాయంత్రం 4-45 గంటలకు బస్సులు విజయవాడకు నడుపుదేరుతవి. ఈ బస్సులుగాక విజయవాడ-మంగళగిరి రూట్‌లో మామూలుగా తిరిగే బస్సులు యథాప్రకారం నడుస్తుంటవి

కాఫీ పండే చోటనే మంచి కాఫీకి కరువు

బెంగుళూర్, డిశంబరు 17 మైసూర్ రాష్ట్రంలో కాఫీ పండే ప్రాంతాలు త్రాగటానికి మంచి కాఫీకి నోచుకోలేదు

మెర్కారా, చిక్ మగుబార్ లు మట్టూ కావలసినంత కాఫీ పండుతున్నప్పటికీ, హోటళ్లలోను, రెస్టరెంట్లలోను యిచ్చే కాఫీకి, ఆ ప్రాంతంలో పైరయ్యే నాణ్యమైన కాఫీకి పోలికే ఉండదని కాఫీపొర్డు అధ్యక్షుడు శ్రీ వోలా పార్తి సీతారామ రెడ్డి చెప్పారు కాఫీ పరిశ్రమకే యిది విచారకరమైన విషయ మన్నారు

పడబలేరు వంతెన

కూలినందున మద్రాసు నెల్లూరుమధ్య రాకపోకలకు భంగం

గూడూరు, డిసెంబరు 15. మద్రాసు కలకత్తా జి యస్ టి రోడ్డు గూడూరుకు ఉత్తరం 86 మైలు సమీపంలోఉన్న పెద్ద బ్రిడ్జి ఈ దినం తెల్లవారుజామున హఠాత్తుగా కూలిపోయింది అప్పుడే భారీలారీ, రెండు గడ్డిబండ్లు దాటుచున్నవి చిత్తూరు నెల్లూరు ఆర్ యం యస్ బస్సు వంతెనను సమీపించినది డ్రయివరు జాగరూకతవల్ల ఆగిపోయింది ప్రస్తుతం అన్నిరవాణాలు బందైపోయినవి 5 అడుగుల లోతుపిట్టలో నుండి ప్రయాణికులు దాటిపోవలసి వస్తున్నది బస్సులు లారీలు ప్రస్తుతం పాదల కూరు రోడ్‌మీదుగా నెల్లూరు చేరుచున్నవి

గూడూరుకు తూర్పున డైవర్షన్ రోడ్డు ఇంకా రిపేరులోనే ఉన్నది ఈ వంతెన మరమ్మతుకంటే తక్షణం హైవేనుడిపార్టుమెంటువారు డైవర్షన్ రోడ్డువరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నెలవేర్చిన ప్రస్తుతం ఎంతో లాభదాయకం కాగలదని పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, డిసెంబరు 21

హైదరాబాద్ (ఎ)

(405 4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడనుండి రిలే) 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని స్వామి తిరుమాల్ దేవికీర్తనలు 7-15 నేటి విశేషం 7-20 గాంధీమార్గము 7-30 హిందూస్థానీ సంగీతశిక్షణ రాగ్ బహార్ 7-45 ఏస్, బి. పాటన్‌కర్, వయొలిన్ 2-00 బి వరె 2-10 ఉ వా. 2-20 బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 గాంధీపథ్ (ఉర్దూ) 7-30 ప్రకటింపబడును 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ వా 9-30 నాటిక (విజయవాడనుండి రిలే) 9-45 నాటిక (ఉర్దూ) 10-15 ఎస్ వి పాటన్‌కర్ వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89 42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె, 7-45 సమాప్తి.

(42 02 మీటర్లు)

8-00 ఎవరె, 9-00 ప్రసార సమాప్తి.

(42 02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరె, 12-10 షేక్ హుస్సేన్ క్లారినెట్, 12-30 ఎవరె,1-00 ఆర్ స్వామినాథన్ 1-30 ఎ వరె, 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసారసమాప్తి

(60 12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఎ వరె, 9-15 వీణారిక వాద్యచిత్రం నమర్పణ నిలయవిద్యాంసులు, 9-30 ఎ వరె, 9-45 గోవిందుపేక్ హుస్సేన్ బృందం వాద్యసంగీతం, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం తిరుప్పావై ఎస్ బాలమురళీకృష్ణ 6-35 ప్రసార భారతి 8-45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 7-15 నేటి విశేషం 7-20 గాంధీమార్గము 7-30 ప్రయాగ లక్ష్మీకాంతమ్మ 8-15 హిం వా, 3-30 హైదరాబాద్ వరె 9-00 ప్రసారసమాప్తి, మ, 11 30 రాష్

ప్రాణాలకంటే ఆయుధాలే ఎక్కువ!

దౌలత్‌బేగ్ ఓల్డీలో మనసైనికుల సాహసం

లే, డిసెంబరు 17: దౌలత్‌బేగ్ ఓల్డీ కాపుదలకు పంచేబడిన మహార్‌సిలాలం జమేదార్ భీమూకాంబ్లీ, అతని అనుచరులూ తక్కడినుంచి లిరిగివచ్చేటప్పుడు ప్రాణాలకు తెగించి, బలువైన ఆయుధాలన్నిటినీ వెనక్కి తీసుకురావటం సైనికోద్యోగులకే ఆశ్చర్యం కల్గించింది.

'అనంఖ్యాకంగావున్న చైనా సేనలనుంచి కొద్దిమంది ఆ స్థావరాన్ని కాపాడటం అసాధ్యం కాబట్టి వెనక్కి రావలసిందిగా అక్టోబర్ 22 రాత్రి 8 గంటలకు జమేదార్ కంబ్లీకి ఉత్తరువు అందింది. వారివద్దగల భారీ ఎరికరాలను వదిలిరాకుండా చేసివేయ వలసిందని కూడా ఆ ఉత్తరువులోవుంది.

కాని జమేదార్ కంబ్లీ మరతు పాకులు నుహా సకలఆయుధాలనూ వెంటబేసుకు వెళ్ళేందుకే నిశ్చయించారు. వడవడా వణికించేచలిలో అర్ధరాత్రే వారు ప్రయాణంఅయారు. నాలుగు స్మైళ్లు వెళ్ళినతర్వాత ఇంకా కొన్ని మరతుపాకులు వెనక వదిలివేయబడినట్లు కంబ్లీ కనుగొన్నారు. అంటట ఆయన ఆరుగురిని వెంట బెట్టుకొని వాటికోసం మళ్లీ వెనక్కువెళ్లారు. 23 వ తేదీ ఉదయం వారు దౌలత్‌బేగ్ ఓల్డీ వెళ్లేసరికి చైనావాళ్ళు ఆస్థావరంపై కాల్పులు జరుపుతున్నారు. అయినా వెనుదీయక వారు అక్కడవున్న తుపాకులను తీసుకొనీ తిరిగి వచ్చారు. మిగతావారిని కలుసుకొన్న తర్వాత అందరూ, ఆహారంఅనేదిలేకుండా 4 రోజులు నడక సాగించారు. ఒక్కొక్క మరతుపాకీ 90 పౌన్లు బరువు వుంటుంది. 4 వ రోజున మన హెలికాప్టర్‌ఒకటి వాళ్ళ చూరా గ్రహించి, చిక్కుట్లు, దుప్పట్లు అందజేసింది. జబ్బుపడ్డ ఇద్దరు ఆ హెలికాప్టర్‌లో ఎక్కించుకుబడ్డారు. ఇంకా కొంచెం ఖాళీవుంది, ఆయుధాలు వదలిపెట్టి కొందరు ఎక్కండిఅనిఅంటే ఆయుధాలు తీసుకువెళ్ళండి, మేము నడిచివస్తాం అని ఆ బృందంవారు అన్నారు. మొత్తం 90 మైళ్లు నడిచి వారు 5 రోజులకు మరో స్థావరం చేరుకొన్నారు.

పత్రికా రచయితల గుర్తింపు సంఘం

హైదరాబాద్, డిసెంబరు 17: కలెక్టరు అధ్యక్షులుగా ప్రభుత్వము నెల్లూరుజిల్లాకు పత్రికారచయితల గుర్తింపుసంఘమును ఏర్పాటుచేశారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సంఘం నెల్లూరు బ్రాంచి అధ్యక్షుడు శ్రీ పి. ఆదిశేషయ్య, 'జమీన్‌రైతు' వారపత్రిక సంపాదకుడు శ్రీ యస్. శ్రీరామమూర్తి సభ్యులుగాను, జిల్లా ప్రజాసంబంధాల ఉద్యోగి కార్యదర్శిగనూ వున్నారు.

లండన్, డిశంబర్ 18: బ్రిటన్‌లో ఇప్పుడు 5,50,000 పైచిలుకు కార్మికులు విరుద్యోగులుగా వున్నారట. ఈక్లిష్టపరిస్థితిని పురస్కరించుకొని ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ కార్మికపక్షం ప్రతిపాదించిన తీర్మానాన్ని కామన్స్‌సభ రాత్రి తిరస్కరించింది.

అమెరికా-రష్యాల బలాబలాలు

వాషింగ్టన్ మాస్కోల సమాన పజ్ఞ: అధ్యక్షుడు కెనెడీ సమీక్ష

వాషింగ్టన్, డిసెంబరు 19: ఈదేశం మీదికి శత్రువు ప్రయోగించే ఏ ఒకరాకెట్ సైనా ఛేదించివేయగల కౌశలంలో అమెరికా పూర్ణ ప్రజ్ఞను సాధించిందని అధ్యక్షుడు శ్రీ కెనెడీ చెప్పారు. సోవియట్ యూనియన్ గూడా యీ పని చేయగలదనే భావిస్తున్నానన్నారు.

"మన అవసరాలకు ఒక పరిమితి ఉంది. జమేవిధంగా శత్రుబలాన్ని జయప్రదంగా నివారించగల పాటవాన్ని పెంపొందించుకోటానికి గూడా ఒక పరిమితి అనేది ఉంది." అని రాత్రి ఒక టెలివిజన్ గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ కెనెడీ స్పష్టం చేశారు.

రాకెట్ ప్రమాదంనుంచి తట్టుకోటానికి తగువిధమైన రక్షణను పెంపొందింతులువే విషయంలో సీసలైన రాకెట్‌ను ఎన్నికచేయటమే సమస్య అన్నారు

సోవియట్ రాకెట్ విధ్వంసక రాకెట్లు ఆకాశంలో పోయే ఈగనుగూడా గుర్తు తప్పకుండా ఛేదించగలవన్న శ్రీ క్రుశ్చేవ్ ప్రకటనను ప్రస్తావించి "అయన ఈగను కొట్టవచ్చు. కాని నకిలీ రాకెట్లలో ఒక వెయ్యి ఈగలను కొట్టగలరా? అని అధ్యక్షుడు ప్రశ్నించాడు.

ప్రతి రాకెట్‌తోను నాలుగైదు నకిలీ రాకెట్లుగూడా రావచ్చునని వాటిలో అసలైన రాకెట్లేవో నకిలీ రాకెట్లేవో రాడార్‌తెర నిరూపించవలసి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు తెలిపారు.

ఒక బులెట్‌ను యింకో బులెట్‌లో కాల్చటానికి యిప్పుడు ప్రయత్నం జరుగుతున్నదంటూ, వెయ్యి బులెట్లు మీదికివున్నప్పుడు నాటిని ఎదుర్కొనటం చాలా కష్టసాధ్యమైన విషయమని అందులో తా మింకా పూర్తిప్రజ్ఞ సాధించలేదనీ ఆయన చెప్పారు. శ్రీ క్రుశ్చేవ్‌కుగూడా అలాంటిశక్తి ఉన్నదను కోను అన్నారు.

స్కైబోల్టుమ గురించి ఎలాంటి నిర్ణయం జరిగేదీ ఆయన సూచించకపోయినా తా తా మిప్పుడు సంవత్సరానికి 5200 కోట్ల డాలర్లు ఖర్చు పెడుతున్నామనీ అది యల పెద్ద మొత్తమనీ శ్రీ కెనెడీ అన్నారు.

అధ్యక్షపదవి స్వీకరించిన యీ రెండు సంవత్సరాలలోను జరిగినపనిని శ్రీ కెనెడీ యీ గోష్ఠిలో సమీక్షించారు.

షాంఘేలోని భారత దౌత్యసిబ్బంది ప్రయాణం

హాంగ్‌కాంగ్, డిసెం 18: షాంఘైలోని భారత కాన్సులేట్ సిబ్బంది భారత ప్రభుత్వ సలహాపై రేపే ఇక్కడినుంచి స్వదేశానికి ప్రయాణమవుతున్నారు. వైస్‌కాన్సుల్ శ్రీ రణధీర్‌సింగ్, మరో ఇద్దరు గత వారాంతం ఇక్కడికొచ్చారు. షాంఘై భారతీయులలో సిక్కులు అధికం. వీరి వ్యవహారం పెకింగ్‌లోని మన కార్యాలయమే చూస్తుంది.

దేశపరిస్థితులపై విచ్చలవిడి ప్రసంగాలు

రాష్ట్రపతి హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశంబరు 18: రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నేడు కేంద్ర పౌరసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజలు విచ్చలవిడిగా దేశపరిస్థితులను గురించి మాట్లాడుకోవటం మానాలని శాంతి కదలిక, ఆయుధ సహాయ స్వీకారం, మున్నగునిషయాలతో పాటు ప్రతివిన్నవిషయం వత్తికలలో ప్రచురించడం ప్రజలు వాటిని గురించి మాట్లాడుకోవటం జరుగుతున్నదని అది సైన్యానికి ఎంతో చేటును తెచ్చిపెడుతుందని అటువంటి వుకార్లను తుద ముట్టించాలని సలహానిచ్చారు.

పజాస్వామ్య తటస్థ ధర్మాలకు చైనాదాడి తెచ్చిపెట్టిన పరీక్ష

దేశం తట్టుకుని నిలబడగల్గిందని రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:

చైనాదాడి తెచ్చిపెట్టిన ఈ క్లిష్టతరుణంలో ప్రజాస్వామ్యం, సోషలిస్టు ప్రణాళిక, తటస్థ సిద్ధాంతాలు, ఆ దాడి పరీక్షకు తట్టుకుని నిలబడగల్గాయని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నే డిచట ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి భవనంలో కేంద్ర పౌరసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ వారు ఇటీవల తటస్థవిధానం గురించి కొంత వివాదం చెలరేగుతూవచ్చిందని తటస్థవిధానం గురించి మాట్లాడేటప్పుడు మనం తప్పనిసరిగా మధ్య తటస్థంగా ఉంటామని చెప్పటంకాదని స్వేచ్ఛన్యాయం, సౌభాతృత్వ సూత్రాలకు కట్టుబడి లేమని చెప్పటంకాదని గుర్తించాలని వారన్నారు. ఈ సూత్రాలను ఎవరైనా అతిక్రమించటం జరిగితే మనం దురాక్రమణదారుని ఖండిస్తాం అని వారు తెల్పారు.

ప్రజాస్వామికదేశాలు, కమ్యూనిస్టుదేశాలు కూడా భారతదేశంపట్ల సానుభూతిని ప్రకటించాయి, దురాక్రమణను ఖండించాయి అని వారు చెప్పారు.

చైనా దురాక్రమణవల్ల దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి భావం ఎన్నడూ తొలగిపోరాదని వారు హెచ్చరించారు.

చైనీయులు తొలగిపోయినప్పటికీ హిమాలయాలను భేదించుకుని రావటం జరిగిందికాబట్టి వాటిపద్ద కట్టుదిట్టమైన కావలి పెట్టటం అవసరమని మన పరిపాలనను అప్రమత్తతతో కావలి కాచుకోవాలని వారు చెప్పారు. స్వాతంత్ర్యం లభించాక భారత్ శాంతి సుఖాలను కోరేదేశంగా తయారయ్యిందని అందువల్ల దేశరక్షణబలం చెప్పుకోదగినంతగా లేకపోయిందని అదీగాక చైనా దాడి జరుపుతుందని మనం అనుకోలేదని వారు తెల్పారు.

సరిహద్దుల రక్షణకు కృషి

సరిహద్దుల రక్షణకు మనం తీవ్రంగా కృషి చేయవలసి యున్నదని అందుకేమైనా కొలవడియుంటే వాటిని జాతీయ రక్షణసంఘం, తత్సంబంధ మంత్రిత్వశాఖలు చూసుకుంటాయని రాష్ట్రపతి తెల్పారు,

యావత్తు దేశంలో తీవ్రసంచలనం కల్గిందని ఈ ఉత్సాహ ఉద్రేకాలను సమీకరించలేకపోతే అవి చల్లారి పోవచ్చునని వారు హెచ్చరించారు. జనాన్నట్లు కేవలం సానుభూతి ప్రకటించటం చాలదని క్రియలో చేసి చూపించాలని వారు విన్నవించారు.

వివిధస్థాయిల్లో పౌరసంఘం కృషిని సమైక్యపరచాలని వారన్నారు.

ప్రారంభంలో కేంద్ర పౌర సంఘాధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ ప్రస్తుత అవాంతర పరిస్థితిలో తమసేవల నందచేయ గోరుతున్నవారి నందరినీ కూడదీసుకుని రావటానికి సంఘం ప్రయత్నిస్తున్నదని తెల్పారు; వ్యక్తులు, సంస్థల ఉత్సాహ ఉద్రేకాలను సమున్నతంగా వినియోగించటానికి సంఘం వివిధ సంస్థలతో సన్నిహితంగా ఉంటున్నదని వారుచెప్పారు.

శ్రీమతి గాంధీ సీఫా, లడక్ ప్రాంతాలను సందర్శించారు. తమ నివాసస్థానాను వదిలిపెట్టవలసి వచ్చిన శరణార్థులు. అస్సాం రైఫిల్స్‌ధళాల కుటుంబాలకు సౌకర్యాలు సమకూర్చటానికి అస్సాంలో సంఘసేవకులు ఏర్పాటు చేయబడ్డారని వారు తెల్పారు. జవాన్ల కుటుంబాల సంక్షేమ కృషి పరిమితంగా మాత్రమే జరుగుతున్నదని అతిత్వరలో ఈ కృషి సమున్నతస్థాయిని చేరుకోగలదని ఆశిస్తున్నామని అన్నారు.

ఆరోగ్యశాఖ మంత్రి పర్యటన

హైదరాబాదు, డిసెంబరు 18: ఆరోగ్యము సైద్యశాఖలమంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ 19 వ తేదీన కారులో విజయవాడ వెడతారు. పీరవల్లి, గుడివాడ, మచిలీపట్నం, బంటుమిల్లు, మండవల్లి, వల్లవల్లి, కూచివూడి, అవనిగడ్డ కైకలూరు మోటూరు, మల్లవోలు, మంగళగిరిలో పర్యటించి 28 వ తేదీ ఉదయం 11 లకు రాజధానికి తిరిగివస్తారు.

శత్రువిముక్తమైన నీఫాప్రాంతాలలో పౌరపరిపాలన ఏర్పాట్ల అజ్మాయిషీ

తేజ్‌పూర్‌నుంచి కమిషనర్ కల్నల్ లూథ పయాణం: గవర్నర్ విష్ణుసహాయ్ కూడా బోండిలాను సందర్శించే సూచన

కామెంగ్ డివిజన్‌లో చైనావారి దురాగతాలు

తేజ్‌పూర్, డిసెంబర్ 18: ఈ శాస్త్రపరిపాలనా ఏజెన్సీ కమిషనర్ కర్నల్ పి. ఎస్. లూథ్రా నేడు బోండిలాకు బయలుదేరివెళ్లారు.

చైనావాళ్లు ఖాళీచేసిపోయిన ప్రదేశాలలో పౌరపరిపాలనావ్యవస్థ పునఃస్థాపన ఏ విధంగా జరుగుతోంద్ తన ఖీచేసేందుకే వీరు వెళ్లారు. చైనా దండయాత్ర సమయంలో ఏజెన్సీ నుంచి ఇళ్లూ, వాకిళ్లూ వదిలిపెట్టి వెళ్లిడి ప్రాంతాలకు వచ్చివేసిన కొండజాతివారిని తిరిగి స్వస్థానాలకు ఎప్పుడు ఎట్లా పంపించేది శ్రీ లూథ్రా నిర్ణయించవలసి వుంది.

కొన్నిరోజుల తర్వాత గవర్నరు విష్ణుసహాయ్ కూడా బోండిలా వెళ్లవస్తారని తెలిసింది.

ఇది ఇట్లా వుండగా కాందిశీకులుగా వచ్చి, వెల్లడిప్రాంతాలలో తలదాచుకొంటున్న నీఫా వాస్తవ్యులు 15 వేల మందిలో చాలామంది స్వస్థానాలకు వెళ్ళిపోయే ప్రభుత్వంలో వున్నట్లు తెలిసింది. అట్లావెళ్ళనివారికి కొండజిల్లాలో పునరావాస నదుపాయాలు కలిగించేందుకు ఆస్సాం ప్రభుత్వం సిద్ధంగా వుంది. మికిర్ కొండప్రాంతంలో వెయ్యిమందిని వుంచేందుకు సదుపాయాలు జరుగుతున్నాయి.

ఏజెన్సీవారు వచ్చేటప్పుడు తమ గ్రామాలను వదులుకుని తోలుకువచ్చారు. ఈ ప్రాంతాలలో వాటిని మంచిధరకు అమ్ముకున్నారు. ఆ వచ్చిన సొమ్ముతో తమప్రాంతంలో దొరకని బట్టలూ, సుగంధద్రవ్యాలూ మొదలైనవి మన్నుగా కొనుక్కున్నారు. నీటిసన్నిటినీ సంతులలో చేసుకుని కాబోట్లుకట్టి తీసుకుపోయేందుకు చాలామంది సన్నద్ధం అవుతున్నారు. కొందరు అప్పుడే బయలుదేరారుకూడాను.

చైనావాళ్ల చేతుల్లో నీఫాప్రజల అవస్థలు

బోండిలో పౌరపరిపాలన తిరిగి ప్రారంభమైన కొన్ని గంటలలోనే, ఈ మూడునాలుగు నాళలనుంచీ చుట్టుపట్ల కీకారణ్యాలలో తలదాచుకుంటున్న స్థానికప్రజ తిరిగి రాసాగారు.

వారు చిన్నచిన్న బృందాలుగా వస్తున్నారు. సరాసరి రాజకీయోద్యోగి కచేరికివెళ్లి ఇన్నాళ్లూ తాము పడిన బాధలను ఆయనకు తెలుపుకుంటున్నారు. వెంట తీసుకువెళ్లిన కొద్ది ఆహార పదార్థాలతోనే ఇన్నాళ్ళూ వెళ్ళుబుచ్చవలసి వచ్చిందనీ, రోజూ చైనావాళ్ళు కంటపడకుండా జాగ్రత్తపడటంతోనే సరిపోయేదనీ వాళ్ళు చెప్పారు. ఇట్లా వచ్చేవారిలో మొంపాలు, ఖవాలు, పెర్తుకోఫేలు, దఫాలు మొదలైన కొండజాతివారు వున్నారు. వీరిబట్టలు పీలికలు పీలికలు అయిపోయివున్నాయి. రాజకీయోద్యోగి ముందు వారికడరికీ బట్టలు, దుప్పట్లూ ఇప్పించారు, ఆహారపదార్థాలూ అవీ సరఫరా చేయించారు.

వీరు చెప్పేదానినిబట్టి బోండిలా, తెంగాలోయ కొండలలో ఇంకా చైనావాళ్ళు వుండిపోయినట్లు తెలుస్తోంది. వాళ్ళు పగటివూట కంటబడరట. రాత్రిళ్ళు కొండకోనలపై టార్చిలైట్ల వెల్తురు కనిపిస్తోందట.

బోండిలా చేరిన పౌరపరిపాలనా సిబ్బంది తొలిబృందం 40 మంది వున్నారు. వీరికి సాయుధరక్షణ ఏమీలేదు. చైనావాళ్ళు ఇంకా చుట్టుపక్కల వున్నారని తెలిసినా వీరు ముఖ్యంగా రాజకీయోద్యోగి, గ్రామసేవకులు, సంచార వైద్యాలయబృందం అరక్షితంగానే ఆయా ప్రదేశాలకు వెళ్ళవలసి వుంటోంది. పైగా బోండిలానుంచి తేజ్‌పూర్‌కు కబురు పంపాలంటే ఇప్పుడు మనిషినే పంపాలి,

తేజ్‌పూర్‌కు 79 మైళ్ళ దూరానవున్న చాకూనుంచి బోండిలావరకూ గల టెలిగ్రాఫ్; టెలిఫోన్ స్తంభాలన్నిటినీ చైనావాళ్ళు పడగొట్టారు. తీగెలనూ; గుబ్బలనూ తీసుకుపోయారు. చైనాలో వీటికి కరువుగా వుందిట. ఈ వార్తాసౌకర్యాలు మళ్ళీ ఏర్పడేందుకు కొన్నిరోజులు పడుతుంది. ఇన్వాళ బోండిలో పోస్టుఆఫీసుమాత్రం పని ప్రారంభించింది.

ఈ పట్నాన్ని ఖాళీజేయాలని నవంబరు 17 రాత్రి 11 గంటలకు నిర్ణయం అయింది. తెల్లవారట్ల 3 గంటలకల్లా పట్టణ వాస్తవ్యులు 3000 మందినీ దర్రాంగ్ జాంగ్‌నుంచి వచ్చివున్న 2000 మందినీ పంపివేశారు. ఇక్కడికి దక్షిణానవున్న ప్రదేశాలలోనివారిని దరిమిలా పంపివేశారు. ముందు 200 మంది పిల్లల్ని పంపించారు. తర్వాత స్త్రీలను; మగవాళ్ళు వళువులమీదనో, కాలినడకనో వెళ్ళవలసివచ్చింది.

ముఖ్యమైన పత్రాలన్నిటినీ, ఖజానాలోని 26 లక్షం రూపాయలలో ఖర్చు న్నీ తరలించారు. దర్రాంగ్ జాంగ్‌కు ఆహారపదార్థాలు తీసుకుపోతున్న ఉద్యోగి ఒకని బాడుమాత్రం ఇంతవరకూ తెలియలేదు.

ఇక్కడ యుద్ధంప్రధానంగా చుట్టుపక్కనున్న కోనలపైనే జరిగిందనీ, కొద్దిగా గుళ్ళు తూటాలు మాత్రంవచ్చి ఊళ్ళోపడ్డాయనీ స్థానికులుతెప్పారు. ఎక్కడో కొన్ని ఇళ్ళ గోడలకు పడిన లొక్కలుతప్పిస్తే, మిగతా ఇళ్ళన్నీ యథాపూర్వంగానే వున్నాయి.

అయితే చైనావాళ్ళు మ్యూజియం,ఆస్పత్రి, పాఠశాల, దేవాలయం, ఇళ్ళు అన్నిటిలోకీ వెళ్ళి విలువైనవన్నీ అపహరించారు. వాళ్ళు ఇళ్ళల్లో ప్రవేశించిన గుర్తుమీమిటంటే. వెళ్ళిపోయేటప్పుడు 'యజమానిలేడు, లోపలికి వెళ్ళవద్దు' అని వ్రాసి తలుపులకు అంటింతన చీటీలు, చైనాయుద్ధవిరమణ ప్రతిపాదనలు టైపు చేసిన కాగితాలనుకూడా గోడలకు అంటించి పోయారు.

చైనా కొత్తలేఖ

పెకింగ్, డిసెంబరు 18: భారతదేశంలోని చైనీయులను స్వదేశం తీసుకువచ్చేందుకు ఓడలను పంపిస్తానని చైనాప్రభుత్వం భారత ప్రభుత్వానికి నేడొక లేఖద్వారా తెలియజేసింది.

భారతప్రభుత్వం అక్కడి చైనీయులను చాలామందిని నిర్బంధించినా బాధలూ పెడుతున్నందుకు చైనా ఈ లేఖలో తీవ్రఆక్షేపణను తెలియజేసింది. ఈ లేఖను నవచైనా వార్తాసంస్థ ఈరాత్రి విడుదలచేసింది. ఓడలు ఎప్పుడు వెళ్ళేదీ మొదలైన వివరాలేమీ ఇందులో లేవు.

ఒంగోలులో అదనపు సబార్డినేట్ జడ్జికోర్టు

ఒంగోలు, డిశంబరు 19: ఒంగోలుకు మంజూరు చేయబడిన అదనపు సబార్డినేట్ జడ్జికోర్టు, 1963 జనవరి 2 వ తేదీనుండి నూతన సబ్-కోర్టు భవనాల్లో పనిచేస్తుంది. (స్వ. వి.)

రోజాపుష్ప లేహ్యము

అతిశీఘ్రం, గర్భవాతం, మలబద్ధకం, హరించక్కగా విరోదనము తీర్థశక్తిని కలిగించును. 15 రు, డబ్బీ రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మూ క్యాటలాగు, కాలంతరు ఉచితం.

పి. శి. వీ. అందు కో, అయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలికను, 9-1-63 పూర్ణిమనాడు పాల పాయసం (క్షీరం)లో తీసికుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన వని నివారణ, మరుసు. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

Manager, SHRI MAHATM NAGA BABA AYURVEDASHRAM P.O. Chitrakoot U.P.

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ ఉపయోగించండి

మీరు ఏ విధముగా తలదువ్వుకొన్నా, ఒత్తుగా మరియు ఎక్కువ అందముగా కేశములు పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము!

శ్వాసమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ తలపై మరియు కేశములకు క్రమము తప్పకుండా మర్దనము చేయడము ఒత్తైన కేశములకు పెరుగుదలకు ఒక పరిపాటి అయింది. ఈ కేశాలైన పనితో అత్త ఒత్తుగా, పొడుగా పెరుగుదలను, కేశములు వినిగలాడుతూ కోరను చేకూర్చుటకు మానవులలో మీ ఆనందమునకు అవధులు ఉండవు.

కాల్గేట్‌తో తనపరే మీ కేశముల సహజ సౌందర్యమును అందరూ పెచ్చుకొంటారు.

వాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ నచ్చుతుంది!

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్



పౌన్నేరితిరుత్తనితాలూకాలలో వ్యవసాయం: విద్యుచ్ఛక్తికోత

మద్రాసురాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై నిర్బంధాలు: షెడ్యూలుప్రకారం సప్లయి

మద్రాసు, డిసెంబర్ 18:

అత్యవసర పరిస్థితిదృష్ట్యా విద్యుచ్ఛక్తి వినియోగాన్ని పొదుపు చేసే ఉద్దేశంతో మద్రాసు ప్రభుత్వం వ్యవసాయానికి సరఫరా చేస్తున్న విద్యుత్తుపై మద్రాసురాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కొన్ని నిర్బంధాలు విధిస్తున్నది.

ఈ నిర్బంధాన్ని అనుసరించి చెంగల్పట్టు జిల్లాలోని తిరుత్తని, పొన్నేరి తాలూకాలలోగూడా కొత్తపద్ధతిలో వ్యవసాయదార్లకు ఈ విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుంది.

ఇప్పుడు ఇందు నిమిత్తం జారీ అయివున్న అన్ని లైసెన్సులను రెండువర్గాలుగా క్రింద ఈ బోర్డువారు విభజిస్తారు. అప్పుడు ప్రతి ఒక్క వర్గానికి విద్యుచ్ఛక్తి ఒక షెడ్యూలును అనుసరించి సరఫరాచేయబడుతుంది. స్థానికమైనవి మలుపాటును దృష్టిలో వుంచుకొని సరఫరాకు వరసలు నిర్ణయించబడతాయి.

ప్రమత్తం జారీ అయిన ఉత్తర్వుప్రకారం ఒకవర్గం లైసెన్సుదార్లకు ఉదయం 6 గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటలదాకా విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తారు. రెండోవర్గం లైసెన్సుదార్లకు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటలదాకా సరఫరా చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం 6 గంటలనుంచి రాత్రి 10 గంటలదాకా ఎవరికీ సప్లయివుండదు. ఆ తర్వాతనుంచి రాత్రి తెల్లవార్లు, అంటే ఉదయం 6 గంటలదాకా రెండువర్గాల లైసెన్సుదార్లకు విద్యుచ్ఛక్తిని సమకూరుస్తారు.

ఈ ఉత్తర్వు అమలుజరిగే తాలూకాలు ఇవి: చెంగల్పట్టుజిల్లా- పొన్నేరి, తిరుత్తని తాలూకాలు; ఉత్తర ఆర్కాటుజిల్లా- వాండివాష్ తాలూకా; దక్షిణ ఆర్కాటుజిల్లా- జింజీ తాలూకా; తిరుచ్చి జిల్లా- తిరుశూరుం అలంగుడి, కోంతూర్ తాలూకాలు; తిరునల్వేలి జిల్లా- తిరునల్వేలి, సంగునేలి, శంకరన్‌కోయిల్, శ్రీవైకుంఠం, టెంకాసి, సెన్‌కోట్టై తాలూకాలు; సేలంజిల్లా- పరూర్, హరూర్, తిరుపురం, నామక్కల్, ఓరుమలూరు,- సేలం, తిరుచెంగోడు తాలూకాలు; కోయంబత్తూర్ జిల్లా- నల్లడం, ధారాపురం తాలూకాలు; రామనాథపురం, కన్యాకుమారి జిల్లాలో అన్నితాలూకాలు.

జపాన్ శాసనసభలో సభ్యుల ఘర్షణ

వివిధపక్షాలమధ్య ముష్టియుద్ధం

టోక్యో,డిశంబరు 18: నేటిఉదయం జపాన్ శాసనసభ దిగువసభా సంఘం సమావేశమైనప్పుడు సోషలిస్టు, లిబరల్‌పార్టీ సభ్యులమధ్య పెద్దఘర్షణ జరిగింది. సభ్యుల ముష్టిఘాతాల నందున బల్లలు, కుర్చీలు విరిగిపోయాయి.

వివాదగ్రస్థంగా ఉన్న బొగ్గు బిల్లుల గురించి చర్చ జరుగుతున్నప్పుడు ప్రభుత్వం, ప్రతికూలపక్ష సోషలిస్టులమధ్య ఈ పోరాటం తలెత్తింది. బిల్లులపై చర్చను ముగించుకు తేవటానికి ప్రభుత్వ లిబరల్-డెమొక్రాటిక్ పార్టీ ఒక తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ బిల్లులు 70,000 మంది బొగ్గుగనుల పనివారిని నిరుద్యోగులుగా చేస్తున్నాయని సోషలిస్టులు, కార్మిక సమాఖ్యలు వాదిస్తున్నారు.

లిబరల్ సభ్యుడైన సంఘం అధ్యక్షుని సోషలిస్టు సభ్యులు కొందరు కుర్చీనుండి లాగి పత్రికా ప్రతినిధులు కూర్చున్న స్థలంవరకు ఈడ్చుకుని వెళ్ళారు. సుమారు 30 మంది గార్డులు అధ్యక్షుణ్ణి అండగా నచ్చారు. తీర్మానంపై వోటింగ్ జరపాలని అధ్యక్షుడు కోరటంతో సోషలిస్టులు కోపంతో రెచ్చిపోయారు. దానితో పెద్ద ఘర్షణ జరిగింది.

గార్డులు అధ్యక్షుని గదినుండి బైటికి తీసుకుని వెళ్ళగల్గారు.

లిబరల్ పక్షంవారు బిల్లులను ఆమోదించారు. కాని సోషలిస్టులు వారిపోట్లు చెల్లవని అంటున్నారు.



గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర బు॥ నవమి 1962 సం॥ డిసెంబరు 20 గురువారం: నవమి రా. 8-1; హస్త రా. 8-55; వర్జ్యం తె. 5 52 ల. బు॥ దశమి డిసెంబరు 21 శుక్రవారం: దశమి రా. 10-20; చిత్రా రా. 11-48; శేష వర్జ్యం॥ 7-40కు; వర్జ్యం తె. 6-0 ల.

ఆంధ్రపత్రిక

ఒడలెరుగని యొనరించిన
పరవర యుత్సాహము తన మనంబున కగు దా
పొదలంగ నది సేయుచునిరి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర బు॥ నవమి
గురువారం

చైనా అత్యాచారాలు

చైనా ముక్కురుల చేతుక్కిన నాలుగు వారాల తర్వాత కామెంగ్‌డినిజన్ ముఖ్యపట్టణమైన బోండిలానగరంలో భారత త్రివర్ణజాతీయపతాక సగర్వంగా ఎగుర నారంభించింది. జైహింద్ నినాదం హిమాలయ పర్వత కుహరాలలో ప్రతిధ్వనిస్తుండగా శత్రువిముక్తమైన తొలి భారత ప్రాంతమిది. త్వరలోనే నీఫాలో తతిమ్మా ప్రాంతాలన్నీ విమోచనం పొంది అన్నిచోట్లా భారత జాతీయ పతాక విజయవిహారం చేస్తుంది. ఇప్పటి కిది సైనికవిజయం కాకపోవచ్చుకాని, అన్నమాట ప్రకారం చైనాసేనలు మెక్‌మాహన్ రేఖ కవతలిగా ఉపసంహరించుకోకపోయినట్లయితే, వారిని తరిమివేసి మన సైన్యం ఘనవిజయాన్ని సాధించి తీరుతుంది; సందేహం లేదు.

స్వల్పకాలం మాత్రమే అయినా స్వజనంనుంచి వేరై పోవడం ఎంతదుస్సహమో పునస్సమాగమం ఎంతటి ఆనందదాయకమో బోండిలానగరంలో సివిల్ అధికార్లకు స్థానిక గిరిజన నాయకులు ముంపాతెగ ప్రజలు జయజయధ్వానాలతో ఇచ్చిన స్వాగతమే తార్కాణం. శతాబ్దాలుగా శాంతియుతమైన జీవనంసాగిస్తూ అల్పసంతోషులు, అమాయకులు అయిన ఈ ప్రజలు ఆకస్మికంగా చైనా దండయాత్రవల్ల అష్టకష్టాలకు గురికావలసిరావడం చాలాఘోరం. క్రూరులైన చైనాసైనికుల చేతుల్లో తాము పడ్డబాధలువివరిస్తూ అధికార్లకు వారు చెప్పుకున్న గాథలువింటే దుఃఖాశ్రువులు రాల్చని భారతీయు లెవరూ ఉండరు.

తమ "సరిహద్దు రక్షకులు" చాలా నాగరికులనీ, ఒక్క ఈగను సైతం చంపలేదని, ఆక్రమిత ప్రాంతాలలోని ప్రజలయెడ సోదరవాత్సల్యంతో ప్రవర్తిస్తున్నారని పెకింగ్ రేడియో సాగిస్తున్న ప్రచారం ఎంతటి నీచమైన అబద్ధప్రచారమో బోండిలానగరం చూచినవారు బట్టబయలుచేశారు. నగరంలో గుండుదెబ్బతినని ఇల్లు లేదంటే, ఒక్కవస్తువుకూడా మిగల్చకుండా సర్వస్వం దోపిడి చేశారంటే, 3 వేల జనాభా చెట్టుపుట్టలపాలయి, సివిల్ కార్లకు స్వాగత మివ్వడానికి కూడా రాలేక పోయా అధి[illegible] ఎంబుష్ "సరిహద్దు రక్ష 50 మందికంటా పనిచ్చి[illegible] మెట్టు రంటే చైనా [illegible] కుల" సోదరవాత్సల్యగరంపుచం వంటిదో నాగరిక ప్ర[illegible] గ్రహించగలదు. తా[illegible] మించిన ప్రతిచోటా చైనా సైనికులు ఇలాంటి దుర్మార్గాలే చేసిఉంటారు; అనుమానించనక్కర్లేదు.

ఇక బోండిలానోసారు మళ్లీ మన పరిపాలనాధీనంలోకి వచ్చే అన్నిప్రాంతాలలోనూ పునరావాస కార్యక్రమాలు సాధ్యమైనంత శీఘ్రంగా అమలు జరపడం అధికారుల తక్షణ కర్తవ్యం. ఎంత మొత్తమైనా అందుకు ఉదారంగా సహాయపడటం ప్రభుత్వ విధి. కేవలం రిస్తుమాఫీ ఇవ్వడం, తక్కావీ ఋణాలు సుబ్బారుచేయడం సరిపోదు. చైనాసేనలు అడుగుపెట్టినంత మేర గ్రామాలు శ్మశానవాటికలయ్యాయి. వాటిని వెంటనే పునర్నిర్మాణం చేయాలి. కొంపా గోడీ, పాడి పశువులు, పంటదాన్యాలు సర్వస్వం కోల్పోయిన ప్రజలకు అవన్నీ సాధ్యమైనంతవరకూ ఉచితంగా సమకూర్చి, తిరిగి వారుజీవనయాత్రసాగించేందుకు తోడ్పడాలి. ఇది బృహత్తరమైన కార్యం; అయినా తప్పేది లేదు.

అన్నింటికన్నా ముఖ్యం చైనీయులంటే స్థానికప్రజలలో ఏర్పడిన భయభ్రాంతులను పూర్తిగా తొలగించడం. ఇప్పుడు తాత్కాలికంగా వెనుకకు తగ్గినా, మళ్లీ వచ్చిపడతారేమోనన్న ఆందోళనతో అడవుల పాలైన స్థానికజనం స్వస్థానాలకింకా తరలిరావడంలేదు. చైనా సైనికులు తిరిగిరాలేరని, వచ్చినా, వారిని తిప్పికొట్టడానికి భారత సైన్యం సమాయత్తంగా ఉన్నదని ధైర్యం పురికొల్పాలి. సివిల్ పరిపాలనాధికారం స్థిరపడినకొద్దీ ఇలాంటి ధైర్యమేర్పడుతుంది నిజమే కాని పునరావాసకార్యక్రమాలు త్వరగా అమలు జరగాలంటేస్థానికుల సహకారం ముఖ్యంగనుక, ప్రజలను వీలైనంత శీఘ్రంగా స్వస్థలాలకు రప్పించడంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం అవసరం.

సర్వీస్‌కమిషన్ పరీక్షలు

రాష్ట్రప్రభుత్వంలో ఉద్యోగాలు కోరుతూ, వాటికి సంబంధించిన పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వ్రాసే తప్పులను మచ్చుతునకలుగా చూపిస్తూ మొత్తంమీద చూస్తే అభ్యర్థుల విద్యాస్థాయి చాలాతక్కువగా వున్నదని వ్యాఖ్యానించడం పబ్లిక్ సర్వీసుకమీషను నివేదికలలో పరిపాటిగా వస్తున్న విషయమే. ఇలా ఒకటి రెండు సంవత్సరాలు కాదు; సాలీనా జరుగుతూవుంది. అన్ని నివేదికలలోను కానవచ్చే సారాంశం ఒక్కటే-విద్యార్థుల విద్యాస్థాయి తక్కువ; లోకజ్ఞానం కూడా సరిగా వుండడం లేదు అని.

ఈ నాటి విద్యార్థులలో విద్యాస్థాయి తక్కువగా వుంటున్నమాట నిజం. లోకజ్ఞానం కూడా ఈ కాలానికి అవసరమైనంతగా వుండనిమాటా నిజమే. అయితే అందుకు కారణమేమిటి? సంవత్సరానికొక విధంగా మార్చుచుండే ప్రభుత్వ విద్యావిధానానికి దీనికి సంబంధం వున్నదా? తరగతికొకరకంగా నడిచే పాఠ్యక్రమం, పాఠ్యగ్రంథాల బాధ్యత కూడా కొంతవరకైనా లేదా? అని పరిశీలిస్తే విద్యాస్థాయి తగ్గుదలకు కేవలం విద్యార్థులదే కారణం [illegible] అంగీకరించక తప్పదు.

అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అన్న సామెత ప్రకారం సర్వీసుకమీషనుకు చెందిన 'పరీక్షన్మహారాజులు' కూడా కొంత బాధ్యత స్వీకరించవలసివుంటుంది. ఎలాంటి ఉద్యోగానికి అవసరమైన అర్హతలను తాము నిర్ణయిస్తున్నదీ గుర్తించకుండా, తమ పరీక్షలకు వచ్చే అభ్యర్థులు ఎలాంటి విద్యావిధానంలో ఉత్తీర్ణులయ్యారనేది గమనించకుండా ప్రశ్నపత్రాలను తయారుచేయడంవల్ల కూడా ఉద్యోగాలు అభిలషించే విద్యార్థులు తాము వ్రాసే సమాధానాలద్వారా నవ్వులపాలు అవుతున్నారు. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నాల్గవతరగతి ఉద్యోగం (అటెండరు వగైరా నౌకరీలు) కోరుతూవచ్చిన వారిని 'పెరల్ హార్బరు ఎక్కడవుంది? ముస్సోలినీ ఎవరు? అని ప్రశ్నించడంలో అర్థమేమిటి? పరీక్షలో ఉత్తీర్ణుడైన తర్వాత నిర్వహించే ఉద్యోగ బాధ్యతలకు అవసరమైన లక్షణాలు ఈప్రశ్నలకు ఇచ్చే సమాధానాలవల్ల తెలియగలవా? ఆమాటకువస్తే లోకజ్ఞానానికి సంబంధించిన చాలావిషయాలు చాలామంది పెద్దలుకుకూడా తెలియవు. అణుశక్తి, స్పుత్నిక్‌లు, రాకెట్లను గురించి విద్యావంతులైన పెద్దలలో ఎందరికి సమగ్రంగా తెలుసునంటారు? కనుక అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అనే దృష్టిని పబ్లిక్ సర్వీసు కమీషనులు మార్చుకొని ఉద్యోగ నిర్వహణకు అవసరమైన లక్షణాలను నిర్ణయించగల కొత్త పద్ధతులను అనుసరించడం మంచిది కాగలదేమో ఆలోచించాలి.

సరిహద్దు సమస్యల పై యుద్ధం ఒడ్డితప్పు: కార్డెల్ ఖండన

పరిష్కారం సాధ్యమని విశ్వాసం: భారత్ శాంతికృషికి ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబరు 18:

భారత ఉత్తరసరిహద్దులో పాయింధరసంఘర్షణలమూలంగా ఏర్పడిన పరిస్థితిపట్ల యుగోస్లావియా ఉపాధ్యక్షులు శ్రీ ఎడ్వర్డు కార్డెల్జ్ తమ ఆందోళన వెల్లడించారు.

"అలిప్రయోగంద్వారా ఇట్టి తగాదాలను పరిష్కరించబూనడాన్ని మా దేశం ఎల్లప్పుడూ ఖండిస్తూనే వచ్చింది. ఇవి ప్రపంచంలో శాంతి భద్రతలకే ప్రమాదం తెచ్చిపెడతాయి. పైపెచ్చు ప్రజలలో విద్వేషాన్ని రగుల్కొల్పుతుంది. సమస్యలను పరిష్కరించలేవు." అని చెప్పారు.

ఉప రాష్ట్రపతి శ్రీ జకీర్‌హుస్సేన్ తమ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ కార్డెల్జ్ ఇంకా ఇలా అన్నారు:

"ప్రపంచశాంతికి భారత్‌సాగించే కృషిని మాదేశం అభినందిస్తున్నది. జాతుల మధ్య శాంతియుత సంప్రతింపులు సహకారం అన్న సూత్రం పాటిస్తున్నందుకు మెచ్చుకోవలసి వున్నది. అటువంటి భారతదేశమే ఈనాడు ఇట్టి పరిస్థితుల్లో చిక్కుకోవడం ఆందోళన కలిగిస్తున్నది."

"అయినప్పటికీ, ఈ తగాదా పరిష్కార మయేందుకు గౌరవ ప్రదమైన పరిస్థితులు ఏర్పడి సంప్రతింపులు సాగుతాయని ఆశిస్తున్నాము. ఈ తగాదా కొనసాగడం అకతర్జాతీయంగా విషమ పరిస్థితులను తెచ్చిపెడుతుంది."

"భారత-యుగస్లావియా దేశాలమధ్య స్నేహ సహకారాలు వృద్ధి చెందుతున్నవి. ఆర్థిక సాంఘిక, రాజకీయ రంగాలలో ఈ సహకారం మున్ముందు మరింత విస్తృతం కాగలదని ఆశించవచ్చు. ఉభయుల మధ్యేగాక తటస్థదేశాలమధ్య కూడా అంతర్జాతీయ రంగంలో ఈ సహకారం సత్ ఫలితాలనిచ్చింది. ఇటీవలి సంఘటనలు దీనిని ఋజువు చేశాయి. ఈనాడు బాగా అయుధబలం వున్న రాజ్యాలే పరిస్థితికి బాధ్యులై వున్నాయి. ఎవరికి ఎక్కువ బలం వుంటే వారికి మానవాళి సమిష్టి ప్రయోజనాల రక్షణబాధ్యత కూడా వున్నది. ఇరవలకు కూడా ఇందులో సంతులేకపోలేదు. కూటాలలో చేరని దేశాలు అనుసరించే సహేతుక మాత్ర ప్రాముఖ్యం ఇక్కడే వున్నది."

అంతకు ముందు ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్ హుస్సేన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం-ఆత్మగౌరవం, వీటితో కూడిన శాంతికే ఎక్కువ విలువనిస్తాము గనుక, బలవంతాన వచ్చిపడిన ఈ సరిహద్దు మర్షణ సంగతి మిరియకా చూడగలమని స్పష్టం చేశారు.

కాంగోకు ప్రాధాన్యం

కెనెడీ మాక్మిలన్‌ల ఇష్టాగోష్ఠి

నాస్సౌ (బహామాస్), డిశంబర్ 19: అధ్యక్షుడు కెనెడి, ప్రధాన మంత్రి మాక్మిలన్‌లు నిన్నరాత్రి దాదాపు ఒక గంటసేపు లాంఛనాల సంప్రదింపులు జరిపారు. ముఖ్యమైన చర్చలను ఈ ఉదయం ప్రారంభిస్తున్నారు.

అట్లాంటిక్ తీరానికి ఆనుకొని ఉన్న కైఫర్డ్ బేక్లవ్‌లో వీరి సమావేశం జరుగుతున్నది.

లండన్‌లో - కాంగో సమస్యకు అత్యంత ప్రాధాన్యం యివ్వాలని అమెరికా కోరుతున్నట్లు స్కైబోల్ట్‌రాకెట్ భవితవ్యాన్ని గురించి చర్చించేముందు కాంగోపై చర్చలు జరపటానికి శ్రీ మాక్మిలన్ అంగీకరిస్తారనే ఆశిస్తున్నట్లు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

సమితి కార్యాలయం ప్రకటన

సమితికార్యాలయం, డిశంబరు 19: అమెరికా సైనికబృందం ఒకటి కాంగో దర్శించనున్నట్లు ఐక్యరాజ్యసమితి కార్యాలయం నిన్న ప్రకటించింది.

కాంగోలోని సమితి సైన్యానికి అవసరంగా కావలసిన వస్తుసామగ్రిని గురించి అమెరికా ఉన్నతాధికారబృందం, సమితి కార్యదర్శి ఉథాంట్‌తో బుధవారంనాడు చర్చలు జరుపుతుందని సమితి ప్రతినిధి చెప్పారు. ఈ వెపన్ కన్ బృందానికి బ్రిగేడియర్ జనరల్ వి. ఎస్. ట్రూమన్ నాయకుడు. ఈ గోష్ఠి ముగియటంలోపే యీ అమెరికన్ బృందం కాంగోకు పోతుంది.

ఉథాంట్ సైనిక సలహాదారు జనరల్ రిఖే (భారతదేశం) కాంగోనుంచి సోమవారంనాడు న్యూయార్కుకు తిరిగిరావచ్చునిగూడా సమితి ప్రతినిధి చెప్పారు.

ఆగ్నేయాసియా రాజ్యాల సమాఖ్య

కరియప్ప సూచన

దిల్లీ, డిసెంబరు 18: ప్రపంచాన్ని చైనా కమ్యూనిజం నుండి రక్షించటానికి భారత్, నేపాల్, భూటాన్, సిక్కిం, పాకిస్థాన్, సయాం: సింహళదేశాంతో ఆగ్నేయ ఆసియా రాజ్యాల మాతన సమాఖ్య ఏర్పాటు కావాలని నేడు మాజీ సేనాధిపతి జనరల్ కె. ఎం. కరియప్ప సూచించారు.

దేశం సంప్రతింపులతో చైనా వెనక్కి వెళ్లదని మన నైతిక కర్తవ్యం ఉన్నంతగా ఉండాలని చైనీయులు భారత్ సరిహద్దును దాటి వెళ్లాలనే దృఢ సంకల్పంతో మనం ఉండాలని వారు ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

రెండుదేశాల భద్రతకు, ప్రజాస్వామ్య రక్షణకు పాకిస్థాన్, భారతదేశాలు చేతులు కలపాలని వారు విన్నవించారు.

జనసంఘ్ నాయకుడు శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ ఎం. పి. మాట్లాడుతూ సంప్రతింపులు జరిగే ముందు చైనీయులు తాము ఆక్రమించుకున్న ప్రాంతాలను పూర్తిగా ఖాళీ చేసి వెళ్ళాలని అన్నారు.

సరిహద్దు సంఘర్షణ

శాంతియుతంగా పరిష్కారం: ఇండోనీషియా ఆకాంక్ష

జకార్తా, డిశం 18: సరిహద్దు సంఘర్షణ శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి చైనా-భారతదేశాలు తగుపరిస్థితులను సృష్టించగలవన్న ఆశాభావం తమకు గాఢంగా కలదని ఇండోనీషియా, యుగస్లావియాలు సడాక అధికార ప్రకటనలో తెలిపాయి. యుగస్లావియా ఉపాధ్యక్షులు శ్రీఎడ్వర్డు కార్డెల్జ్ పదిరోజులపాటు పర్యటించిన పిదప ఈ సంయుక్త ప్రకటన వెలువడింది. భారత-చైనా యుద్ధంవల్ల ఉభయులకు ఎంతో ఆందోళన కలుగుతోందని పేర్కొన్నారు. ఈ పోరాటం కొనసాగితే శీఘ్రపరిణామాలు సంభవించవచ్చునని తమ అభిప్రాయం వెల్లడించారు.

అంతర్జాతీయ న్యాయస్థానం

చైనా దురాక్రమణ తొంగి, ఇతర శాంతియుత పద్ధతులు విఫలమయ్యేసరికి ఉభయులు తగాదాను, పరస్పర అంగీకారంపై హేగ్ న్యాయస్థానానికి నివేదించదగునని శ్రీ నెహ్రూ సూచించడంతో చాలామంది దృష్టి హేగ్‌వైపు మళ్లింది. అయితే ప్రస్తుతం ఈ ప్రతిపాదన ఏదో కాస్సేపు ఆలోచిస్తూ కూర్చోవడానికి వీలుకొస్తుంది. ఎందుకంటె ప్రత్యక్ష అధీనరేఖ అంటే ఏమిటో చైనా రకరకాలుగా నిర్వచిస్తూ వస్తున్నది.

న్యాయాన్ని, చట్టాన్ని ఎంతమాత్రం గౌరవించని చైనా ఒక అంతర్జాతీయ సంస్థ అధికారానికి లోబడుతుందా? అన్నది సందేహమే. పైగా ఈమధ్య ప్రియవిహార్ ఆలయం గొడవలో హేగ్ న్యాయస్థానం ఇచ్చిన తీర్పులు చూశాం. కాబట్టి సరిహద్దు తగాదాలో ఆ కోర్టు వైఖరి ఎలా ఉంటుందో వూహించగలం. అందువల్లనే పెకింగ్ ఈ ప్రతిపాదనను నిరాకరించే అవకాశాలెక్కువున్నాయి.

సమితిలో చైనాకు సభ్యత్వం లేకపోయినా ప్రపంచ న్యాయస్థానం ఎదుట తన వాదన చెప్పుకునే అవకాశం విమర్శనుని భావించనవసరంలేదు. ఆ సంగతి హేగ్ కోర్టు సూత్రాలే స్పష్టం చేస్తున్నాయి. నిర్ణీత మొత్తాన్ని మాత్రం కోర్టు ఖర్చులక్రింద ఆ దేశం చెల్లించుకోవాలి.

అమధ్య కంబోడియా—థాయ్‌లాండ్‌ల మధ్య ప్రియవిహార్ ఆలయం తగాదాపై హేగ్ కోర్టు తీర్పు ఇచ్చివున్నది. అది కంబోడియాకే అనుకూలం. థాయ్‌లాండ్ తన సైన్యాన్ని అక్కడనుంచి ఉపసంహరించుకోవాలని ఆదేశించింది.

ఇంచుమించు ఇట్టి తగాదాను బోలినదే భారత—చైనా తగాదా కూడా. 1906 లో ఫ్రాన్సు—సయాం సంయుక్తసంఘం ఒక బలవిభాగ ప్రాంతాన్ని నిర్ణయించి ఉన్నదని, దేశాలు మాత్రమే ఈ కోర్టులో తమ లాగాదాలు వినిపించవచ్చు. న్యాయమూర్తులలో వెజారిటీ తీర్పు చెల్లుబడి అవుతుంది. 15 మంది న్యాయమూర్తులు ఉంటారు. ఒక దేశం నుంచి ఒక న్యాయమూర్తి కంటె ఎక్కువ ఉండడానికి వీలులేదు. బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, అమెరికా, జాతీయ చైనా లతోపాటు పోలెండు, ఇటలీ, ఈజిప్టు వగైరా పది రాజ్యాలు ఇందులో ఉన్నాయి.

సమితి సర్వసభ, భద్రతామండలి, మెజారిటీ ఎన్నిక ద్వారా, ఇతర జాతీయ వర్గాల ద్వారాను సభ్యులు నామినేట్ చేయబడుతారు. వీరి పదవీకాలం తొమ్మిదేళ్లు. ఐదు గురు ప్రతి మూడేళ్లకు విరమిస్తూ ఉంటారు. అయితే తిరిగి ఎన్నిక కావచ్చు. ఏ సంస్థ ఆడిగినా, న్యాయ విషయాంపై ఈ కోర్టు తన సలహాపూర్వకమయిన అభిప్రాయా న్నిస్తుంది. అందుకు ఆయా సంస్థలు, దేశాలు, లిఖిత పూర్వకమయిన అభ్యర్థనను, ముందుగా చేయవలసి ఉంటుంది. వివరంగా తన ప్రశ్నలేవో తెలుపవలసి ఉంటుంది. అయితే ఈ అభిప్రాయాలు ఎంతవరకు ఆయా పార్టీలను బద్ధులుగా చేయగలవు? పాకిస్థాన్ ప్రతినిధి శ్రీ జఫ్రుల్లా అన్న మాటలు గమనార్హం: "ఈ కోర్టు సలహా—అభిప్రాయాలు నైతికంగా చాలా బలమయినవని. వాటిని త్రోసివచ్చితే, కోర్టు ప్రయోజనం ఏమున్నది? కనీసం ఆ నైతిక బలాన్నయినా గుర్తించాలి."

సలహా—అభిప్రాయం అంటే సలహాయే అనుకోనవచ్చు. అది విధిగా బద్ధుల్ని చేస్తుందని ఎక్కడా లేదు. అయినా ఆ బలం ఉన్నదనే చెప్పాలి.

ఈ కోర్టు 38 వ మాత్రం ప్రకారం అంతర్జాతీయ న్యాయశాస్త్రానుసారము తీర్పు ఇచ్చే తగాదాలు ఇవి:

అంతర్జాతీయ సంప్రదాయాలు: అంతర్జాతీయంగా గుర్తింపు పొంది ఆచరణలో ఉన్న అలవాటు, సభ్య జాతుల మామూలు న్యాయమాత్రాలు, న్యాయ నిర్ణయాలు—అత్యంత ప్రముఖులు చేసే ప్రబోధాలు.

ఉదా: పోర్చుగల్—భారత తగాదా గమనిద్దాం. ప్రపంచ న్యాయస్థానం ఎన్నో తగాదాలు విన్నది. వీటిల్లో చివరదే ఇది—భారత దేశానికి సంబంధించినంతవరకు డామన్ మంచి దాద్రా—నాగర్ హవేలీలకు సైన్యాలను పంపడం గురించి భారత్ పెట్టిన అభ్యంతరంపై పోర్చుగల్ ఫిర్యాదు చేసింది. 1955 డిసెంబరు 22 న వాదన ప్రారంభమైనది. 1960 ఏప్రిల్‌లో తీర్పు వెలువడింది. ఏమని? దారి ఇవ్వాలే గాని, సైన్యాలను పంపాలంటే మాత్రం భారత్ అనుమతి కావలసిందేనని. 1952 లో చమురు గురించి బ్రిటన్—పర్షియాలకు తగాదా వచ్చింది. అలాగే ఈ ఏడాది జర్మెల్‌లో కాంగో ఖర్చు, సూయజ్ ఖర్చు, అంతా భరించాలని తీర్పు నిచ్చింది.

ప్రపంచ న్యాయస్థానం తనకు నివేదించబడిన ఫిర్యాదులపైనా తీర్పు ఇవ్వడమే గాక, సమితి ప్రణాళికలో పేర్కొన్న విధింపులపైనా కూడా తీర్పునిచ్చే అధికారాలను కలిగి ఉంటుంది.

అలాగే వివాదాలు, సంధులు, మున్నగు వాటిల్లో పేర్కొన్న విషయాలను గురించి కూడా అధికారం కలిగిఉంటుంది. అయితే వివాదం ఆలయం తమ ప్రాంతంలోనే ఉన్నదని కంబోడియా వాదన. పైగా ఈ ఆలయం డంగ్‌రేక్ పర్వతశ్రేణులో ఉన్నది. ఆ శ్రేణి రెండు దేశాలకూ సరిహద్దు. అమెరికా మాజీ విదేశాంగ మంత్రి శ్రీ డీన్ అచిసన్ కంబోడియా తరఫున మాజీ బ్రిటిష్ అట్టార్నీ జనరల్ సర్ ఫ్రాంక్ సోస్కిస్ సయాం తరఫున వాదించారు. తీర్పు వచ్చాక కొన్నాళ్లపాటు రెండు దేశాలమధ్య ఉద్రిక్తత ఏర్పడింది. అయితే చివరకు థాయ్‌లాండ్ ప్రధాని తమ ప్రభుత్వానికిష్టం లేకపోయినా, కోర్టు తీర్పును ఆమోదిస్తున్నామని ప్రకటించారు.

విదేశ వ్యవహారాల శాఖ న్యాయ సంబంధాలు ఈ మధ్య భారత—చైనా తగవులో ఉత్పన్నమయ్యే అంశాలను, స్పష్టంగా ఒక వ్యాసంలో వివరించారు. జల విభాగాలు సూర్యుకు ఏలులేని సహజ లక్షణాలని, అవి సరిహద్దుగా వస్తుకున్నప్పుడు ఇక వేరే సంధి ద్వారా రేఖానిర్ణయం అవసరంలేదని కోర్టు పేర్కొన్న అంశం భారత వాదనకు బలాన్నిస్తున్నది. ఏదయినా ప్రాంతంలో సరిహద్దు నెంకొల్పినంతమాత్రాన, కాగితబలం ద్వారా సంక్రమించే హక్కును త్రోసిరాజనే అధికారం లభించదని కోర్టు స్పష్టంచేసి ఉన్నది.

ప్రాదేశిక సార్వభౌమత్వం అన్నది వస్తుదండం ద్వారా సంక్రమించేదని, చారిత్రక, మత విషయిక, ఆధారలేవీ ఏరిగణించ అవసరం లేదని కోర్టు గట్టిగా నొక్కి చెప్పింది. పైగా సరిహద్దుల గురించి దీర్ఘకాలంగా తన వాదనలు వినిపించకుండా మౌనం వహించడం, ఒక నిర్ణయానికి అవకాశ మిస్తుందని స్పష్టంచేసింది కోర్టు. భారతదేశం తన సరిహద్దులగురించి బహిరంగంగా వాదిస్తూ వచ్చినా చైనా మాత్రం ఎన్నడూ నిరసన తెలిపిఉండలేదు. ఇది భారత్‌కు బలమని న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయం.

రెండంతస్థుల బస్సులు

కార్పొరేషన్ అధ్యక్షుని వెల్లడి

విజయవాడ మద్రాసుల మధ్య బస్సులు నడపాలని కూడా ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 18:

ప్రయాణికుల రద్దీని తగ్గించే నిమిత్తము రెండు అంతస్థులు, ఒక అంతస్థుగల కొత్త బస్సులను ఏర్పాటుచేయనున్నట్లు రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు వైస్-అడ్మిరల్ రామదాసు కటారి నేడు చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలోని బస్సు స్టాండులవద్ద అచ్చాదనలు ఏర్పాటుచేసే కార్యక్రమంవున్నట్లు నచ్చే వేసవినాటికి 50 అచ్చాదనలు జలిచెర్లలో వున్నవాని నమూనారో నిర్మించబడగలవని తెలియజేశారు.

కార్పొరేషన్ అధ్యక్షపదవి స్వీకరించిన తరువాత ప్రధమంగా ప్రత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నగరములోను, జిల్లాలోను రవాణా సర్వీసుగూర్చి వస్తున్న విమర్శలకు చాలావరకు సమాధానము ఇచ్చారు.

"ప్రపంచములో ఎక్కడైనాసరే రోడ్డు రవాణా సేవలపై విమర్శ వుంటూనే వుంటుందని, ఆంధ్రప్రదేశ్‌లో ఆర్. టి. సి. తప్పనిసరి దిద్దుకొని, సిబ్బందిలో 'సేవాభావమును పెంపొందించుటకు కృషిచేస్తున్నదనీ" వైస్-అడ్మిరల్ చెప్పారు.

"వస్తుతము కార్పొరేషన్ క్రింద పదివేల మంది పనిచేస్తున్నారు. క్రిందనుంచి పైవరకు అందరు ప్రజలపట్ల నమ్రతతో వ్యవహరించ చేయుటకు కృషి ప్రారంభమైంది. బస్సుల నడకలో, నిర్వహణలో లోపాలు తొలగించబడుతాయి. 'సమర్థమైన సేవ' కార్పొరేషన్ లక్ష్యముగా వుండగలదు.

త్వరలోనే కర్నూలు జిల్లాలో బస్సుల జాతీయకరణ ప్రారంభమవుతుంది. ముందు 160బస్సులనుచేస్తారు. మొదట్లో కర్నూలులో మూడు డిపోలను ఏర్పాటుచేస్తారు. దరిమిలా కార్యాలాలోపలా మరికొన్నింటిని ఏర్పాటు చేస్తారు.

చిన్నచిన్నమరమ్మతులు చెయుటలో డ్రయివర్లకు శిక్షణఇస్తి స్రతిబస్సుకు అవసరమైన పరికరాలను అమరుస్తారు. ఇందువలన బస్సులు మార్గమధ్యంలో నిలిచిపోయే ప్రమాదము వుండదు."

ఒకప్రశ్నకు సమాధానముఇస్తూ 1706 బస్సులలో 15% సాధారణముగా మరమ్మతులలో వుంటాయి. ఈ విషయంలో పరిస్థితి ఇక్కడ ఇతర రాష్ట్రాలలోకంటే మెరుగుగానే వుంది,

వైస్-అడ్మిరల్ కటారి మరోప్రశ్నకుసమాధానముఇస్తూ త్వరలోనే విజయవాడలో రిక్లేడింగ్ కర్మాగారమును ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఆ తరువాత నగరములోకూడా ఏర్పాటు కాగలదన్నారు,

స్టాండింగ్ కండక్టర్ల ఏర్పాటువలన ప్రయాణీకులకు లభికార్యము చాలావరకు తగ్గగలదని: బస్సుస్టాండులలో ప్రయాణీకులను వరసనో నిడబెట్టుటకు పోలీసును ఏర్పాటుచేశామని చెప్పారు.

మోటారు భాగములపై సమ్మనిధింపు మాతన శాసనము ఫలితముగా కార్పొరేషన్‌కు అదనముగా రు 55 లక్షలు ఖర్చు అవుతుందని శ్రీ కటారి తెలియజేశారు.

విజయవాడ—మద్రాస్‌లమధ్య ప్రభుత్వబస్సులను నడిపేవిషయమై పుత్తర్వత్తరాలు జరుగుతున్నట్లు కార్పొరేషన్‌అధ్యక్షులుచెప్పారు.

రోడ్డు రవాణాసంస్థ త్వరలోనే యాత్రీచ్ఛా విహార టికెట్లను విధానమును ప్రవేశపెట్టనున్నట్లు వైస్—అడ్మిరల్ కటారి తెలియజేశారు. ఇల్లాంటి పద్ధతి మహారాష్ట్రి, మద్రాస్ రాష్ట్రాలలో అమల్లోవుంది. ఇందువలన విశాఖ యాత్రీకులకు ఒకేటిక్కెట్టుతో నగరములోని వివిధ మార్గాలలో తిరిగే సౌకర్యము ఏర్పడుతుందని అన్నారు;

జనవరి 1 నుండి ప్రయోగాత్మకముగా విశ్వవిద్యాలయం రోడ్డులో ట్రయిలర్ బస్సును నడుపనున్నట్లు తెలియజేశారు. ఈ ట్రయిలర్‌లో అదనముగా 38 మంది ప్రయాణము చేయవచ్చు.

జాతీయ రక్షణకు రోడ్డు రవాణా కార్మికులు శాయశక్తుల కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి చెప్పారు.

సంఘం కోరికపై ఉద్యోగులు రక్షణనిధికి ఒకరోజు జీతముక్రింద రు 48 వేలు ఇచ్చి వున్నారు.

లేఖలు

అనంతపురంజిల్లాలో నీటి సప్లయికి మైసూరు పేచీ

అర్యా!

కృష్ణా గోదావరినదీజలాల విషయమున మైసూరు ప్రభుత్వవైఖరి అందరికి తెలిసియే యున్నది. ఇందుకుతోడు అనంతపురం జిల్లా పేరూరు ప్రాజెక్టుకు పోవుచున్న ప్రవాహపు నీటిని, మైసూరు ప్రభుత్వము వారు తమ టుంకూరుజిల్లా పావగడ తాలూకా నాగలమడక దగ్గర, అటకాయించి అచ్చట గొప్ప ప్రాజెక్టు నిర్మాణమునకు సన్నాహాలు జరుపుతున్నారని తెలియుచున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణము పూర్తిఅయినచో పేరూరి ప్రాజెక్టుకు తీవ్రమయినచట్టి కొరత కలుగవచ్చునాన ఈ విషయమేమో దర్యాప్తు సత్వరముగ జరిపించవలయునని ప్రభుత్వము వారిని కోరుచున్నాను.

ఇప్పటికే మైసూరు ప్రభుత్వమువారు, మదకశిరతాలూకా అగరి గ్రామము చెదువుకు చాలా సంవత్సరముల తరబడి వచ్చుచున్న స్వర్ణముఖి ప్రవాహము నీటిని అటకాయించి ఒడంబడికను త్రోసిరాజని, వారి టుంకూరుజిల్లా మధుగిరి తాలూకాలో గూణగట్టుగడ్డ దగ్గర సుమారు 8 సంవత్సరక్రితము ఒక చెరువు నిర్మించి పిమ్మట 2 సంవత్సరములనుండి 8, 10 లక్షల వ్యయముకాగల ఇంకోకొత్తచెరువు నిర్మించుచున్నారు ఈ స్వర్ణముఖినాటి విషయమున మనప్రభుత్వవైఖరి నిరుత్సాహకరముగ యున్నదని తెలుపుటకు ఎంతయు విచారించుచున్నాను. మైసూరు ప్రభుత్వము స్వర్ణముఖనుం నీటి ప్రవాహమును ఇంకను ఎక్కువగ అరికట్టుటకు కొనసాగించుచున్న కొత్తచెరువునిర్మాణము నిలువదలకు సత్వరచర్యలు తీసుకొనవలయునని ప్రభుత్వమువారిని కోరుచున్నాను. చెన్నచో ఆగళామధూది ప్రాంతములు చెరువులకు నీటిక

ఆంధ్రనుండి రక్షణనిధి

ఇంతవరకు రు 77 లక్షలు వసూలు

హైదరాబాదు, డిసెంబర్ 18 ఆంధ్ర ప్రదేశ్‌నుండి జాతీయ రక్షణనిధికి ఇంతవరకు రు. 77 లక్షలు వసూలు అయింది. ఇదిగాక 30,000 గ్రాముల బంగారము సేకరించడమైనది.

తిరుపతి దేవస్థానమువారు పుంచిన 10 వేల తులాల బంగారముతోపాటు 1,20,000 గ్రాముల బంగారము ఆంధ్రప్రదేశ్‌లో బంగారము బాండ్లలో పుంచుటకు లభించిన సమాచారముద్వారా తెలుస్తున్నది.

నల్గొండజిల్లా కలెక్టరుగారి ప్రణాళిక సంఘం డిసెంబరు పూర్తి అయ్యేలోగా జాతీయ రక్షణనిధికి లక్ష రూపాయలు వసూలు చేయాలని నిశ్చయించారు. ఇంతవరకు రక్షణ సంఘం 90 గ్రాముల బంగారము మ. 4 వేలను రక్షణనిధికి వసూలుచేశారు. గార్డెన్‌సిటీ గ్రామం రు. 572 లు, జేనోజు మ. 482 లు పొనుగోడు నగర్ సంఘం రు 649 లు ఇచ్చారు.

హైదరాబాద్‌లో డాక్టర్ ప్రసాద్ మకాం

హైదరాబాదు, డిసెంబరు 18 మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యముకోసము ఈ వారాంతములో ఇక్కడికి రానున్నారు. డాక్టర్ ప్రసాద్ 'లేక్‌వ్యూ' అతిథిగృహములో ఎన్ పస్తారు. ఈ సంవత్సరము వర్షాకాలములో వచ్చి ఇక్కడ కొద్ది కాలముండి వెళ్ళారు.

డాక్టరు రాజేంద్రప్రసాద్ 22 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు ప్రత్యేక విమానములో హైదరాబాద్ చేరుకుంటారు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు స్వాగతమువెళ్ళు నిమిత్తము 22 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. అందువలన పశ్చిమ గోదావరిజిల్లాలో 22 వ తేదీన ముఖ్యమంత్రి కార్యక్రమాలన్నీ రద్దు అయినాయి. కృష్ణాజిల్లాలో పర్యటనకు సాగించే నిమిత్తము ముఖ్యమంత్రి మరల ఆ రాత్రి బయలుదేరి విజయవాడ వెడతారు.

చైనాతో యుద్ధం: కాశ్మీర్ సమస్య

టెలికాస్ట్ గోష్ఠిలో ప్రధాని చెప్పిన విషయాలపై వివరణ

లండన్, డిసెంబరు 18:

చైనాతో యుద్ధం యిగ్గసేవరకూ కాశ్మీర్ సమస్యా పరిష్కారంగురించి ఆలోచించేటుకు కూడా వీలులేదని ప్రధాని నెహ్రూ అన్నట్లు లోగడ తాము ఎంపిన వార్త సరికాదని, చైనాతో యుద్ధం ముగియటానికి ముందు, తప్పకి సాధ్యమైనని, అయితే ఆ సమస్యా పరిష్కారం తమ యుద్ధక్రియకు ఏవిధంగానూ ప్రతిబంధకం కాలేదని, అసలు ప్రధాని నెహ్రూ అన్నారని రాయిటర్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఎడిన నెహ్రూ టెలికాస్ట్ కంపెనీ విలేఖరికి ఇచ్చిన సౌండ్‌ట్రాక్ లంకలను సంగ్రహం చేయుటంలో రాయిటర్ వార్తాసంస్థ తప్పు చేసిందని వివరించింది.

ఇవ్వాళ వార్తాసంస్థ శ్రీ నెహ్రూతో ఆటెలికాస్ట్ కంపెనీ విలేఖరికి జరిగిన సంభాషణ పూర్తిపాఠాన్ని ప్రచురించింది

ప్రశ్న: కాశ్మీర్ సంక్షోభంపుండగా ఏదైనా పరిష్కారమార్గం ఇప్పుడు మీకు కనిపిస్తున్నదా?

శ్రీ నెహ్రూ. ఇటువంటి సమస్యలు ప్రతి ప్రభుత్వాన్ని ఆలోచనేయాలి. అయితే ఇది చాలా కష్టమైన విషయం.

ప్రశ్న: అంటే కాశ్మీర్ పరిష్కారంగురించి మీరేదైనా ఆలోచించాలంటే ముందు చైనాతో యిద్ధం పూర్తికావాలన్న మాట.

శ్రీ నెహ్రూ. కాశ్మీర్ పరిష్కారం దాని ముందు తప్పకి సాధ్యమేకాని అది మా యిద్ధానికి ప్రతిబంధకం కాదు. కనీసం ప్రతికూలంగానైనా.

ప్రశ్న. ఏమైనా, పాకిస్తాన్‌లకు కాశ్మీర్ లోయకావాలి అది ఇచ్చివేస్తే మీరుకోపాకోక మార్గాలు తెగిపోతాయి.

జవాబు: అదినిజం అందువల్ల మాకు చాలా ప్రతిబంధకం ఏర్పడుతుంది.

ప్రశ్న కనుక ప్రస్తుతం ఆ లోయలో పరిహద్దు పద్దుబాటు అనేది వుండజాలదు.

జవాబు అట్లాగేలా మనకోసం పని పనుంటుంది ఈ విషయమై ఆక్షేపమాటల్ దటం నాకు ఇష్టంలేదు. ఎందుచేతనంటే, ఈ సమస్య కష్టమైనదని మీరికే అంటేనే పాకిస్తాన్‌కు ఇద్దగొడవ లేదంది

కాశ్మీర్‌పై భారత్, పాకిస్తాన్‌లు ఒకరికొకరు సమానమైన ఆధిపత్యం ఇండాలని తామూ మాటిచారన్నవారు 'శుద్ధ కల్పిత'మని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన వ్యాఖ్యలో అన్నారు

'సమష్టి ఆధిపత్యం' అనేది ఎవరో సృష్టించినట్టిదని, దానిని గురించి మనమేమీ ట్టించుకోనక్కర్లేదని ఆయన అన్నారు.

ఉభయదేశాల సంప్రతింపులలో పాకిస్తాన్ పాల్గొనడంలో పాల్గొనదోతున్నదనీ, అవి ఫలప్రదమవుతాయనే తామూ ఆశిస్తున్నారనీ కూడా ఆయన అన్నారు.

మనదేశం చైనాదురాక్రమణకు గురి అయిన భూభాగాన్ని అనధికారంగా తీసుకొని, కాశ్మీర్‌ను కానుకగా ఆసుకు సమర్పించేటట్లు మనపై ఒత్తిడి తీసుకురావటానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తోందనీ, మనం ఈ ఒత్తిడికి లొంగితే ముందుతరాలవారు మనల్ని ఉత్త 'పిచ్చటల' అని జమకడుతారనీ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు ఢిల్లీలో ఒకసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

కాశ్మీర్ సదరీ రియసత్ కరణ్ సింగ్ నేడు జమ్మూలోబాదులో ఒకచోట ఉపన్యసిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ పాకిస్తాన్ మన దేశానికి 'మిత్ర'గా వుంటోదన్నది మరువరాదనీ, విధి సమస్యలను గౌరవయుతంగా పరిష్కరించుకోటం మంచిదే అయినా చైనా మీదనే దృష్టి కేంద్రీకరించి మిగతా అంతనూ అరక్షితంగా వదిలివేయటం మంచిదికాదనీ అన్నారు.

నెహ్రూకు అబ్దుల్లా కొత్త లేఖ

శ్రీనగర్, డిశంబరు 18 : షేక్‌అబ్దుల్లా ప్రధాని నెహ్రూకు మరొక సుదీర్ఘమైన లేఖను వ్రాసినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

ప్రధానికి అబ్దుల్లాగారు ఈ మధ్య జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలలో ఇది మూడవది. భారత్ పాకిస్తాన్లమధ్య సంప్రతింపులు జరుగవ అవుతున్నకొద్దీ ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు ఎక్కువ కావటంలో ఏదో విశేషం వుండి వుంటుందని వీరు అనుకొంటున్నారు.

అబ్దుల్లా అనుయాయులు ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు లయన విడుదలకు దారి తీయవచ్చునని తలుస్తున్నారు. కాని అధికార వర్గాలవారు అటువంటి అవకాశం ఏ మీ లేదంటున్నారు.

శాసన పరిషత్తు నాల్గు బిల్లులు ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 18: ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ నిన్న సాయంత్రము శాసనసభ ఆమోదించివున్న నాలుగు బిల్లులను ఆమోదించారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పరిపాలించిన అత్యవసర వస్తువుల కంట్రోలు స్వాధీనము (తాత్కాలిక అధికారములు) సవరణ బిల్లు, రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) స్వంతఆడవులు సవరణబిల్లు, ఆంధ్రప్రాంత కౌలుదారీ రెండవసవరణ బిల్లులను పరిషత్ ఆమోదించింది.

అంతకుముందు రవాణాశాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను బిల్లును ప్రతిపాదించినప్పుడు ప్రతిపక్షమునుండి తీవ్ర విమర్శవచ్చింది. పన్ను సవరణలతో శాసనసభ ఆమోదించిన ఈ బిల్లును ప్రాసు చేయడములో సంకోచించవలసరములేదని బిల్లును ప్రతిపాదిస్తూ మంత్రి చెప్పారు.

శ్రీ మక్దూం మొహియుద్దీన్ ఆదరాబాదరాగా తయారుఅయిన ఈబిల్లును సెలెక్టు కమిటీకి పంపకుండా ఈసభ ముందుకు తీసుకొని వచ్చి వుండవలసిందిగాదని అన్నారు. ఈ బిల్లును ఆమోదిస్తే జాతీయం అయిన రోడ్డు రవాణా కార్పరేషన్‌ను హతముచేసినట్లు అవుతుందని చెప్పారు.

"భారతదేశములో కల్లా ఆంధ్రప్రదేశ్‌లో మోటారు వాహనాలపై పన్ను అధికముగా వుంటున్నది. ఈబిల్లును ఆమోదించుటవలన రోడ్డురవాణా కార్పరేషన్ సాలీనా రు 75 లక్షలు వదులుకోవలసి వస్తుంది" అని శ్రీమక్దూం చెప్పారు.

శ్రీయుతులు సుబ్బారెడ్డి, పరకాల, యన్. రామకృష్ణయ్య, శ్రీరామమూర్తి గురవారెడ్డి చర్చలో పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ ఆర్. టి. సి. విషయంలో కొన్నిలోపాలు వుండవచ్చని, రోజువారీ సర్వీసు ప్రజలకు సంతృప్తికరముగా నడపవలసి వుంటుందని మంత్రి అంగీకరించారు. కిమ్యాసిస్టు సంస్థలు కొన్ని కొత్తమార్గాలు ఇందులో కొంత సరళము అన్నారు.

బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించవలసి ప్రతిపాదన వీగిపోయిన తరువాత పరిషత్ బిల్లును ఆమోదించింది.

బందిఖానాలో వున్నవారి దేశభక్తి

హైదరాబాద్, డిసెంబరు 18 [illegible] 14 మంది రు 80 లు [illegible] రక్షణనిధికి [illegible] ఇయిదీ 'ఫ్రీడమ్' [illegible] ఎర్రరాళ్ళ దుమ్ము [illegible] ఇచ్చారు.

వారము రోజులు [illegible] గడిపిన మీరుకోసి [illegible] మిగిలిన [illegible] 393—19 [illegible] సెంట్రల్ జైల్లోని యియిదీన రక్షణ నిధికి ఇచ్చారు. సెంట్రల్ జైలు సిబ్బంది రు 152 లు నిధికి సమర్పించారు.

పాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల తగ్గింపు

అసమ్మతిగా పరిషత్‌లో సభ్యుల వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18 నేడు ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్‌లో ఉపాధ్యాయ నియోజకవర్గాల ప్రతినిధులు సమావేశము నుండి కొంతసేపు నిష్క్రమించారు.

1961 62 లో అమలుజరిపిన నిర్బంధ ప్రాథమిక విద్యాపథకము క్రింద తీసుకున్న 3200 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులలో 50% ను తగ్గిస్తూ ప్రభుత్వము జారీచేసిన వుత్తర్వులకు అసమ్మతిగా వీరు నిష్క్రమించారు

ప్రభుత్వోత్తరాలు అనగానే ఉపాధ్యాయుల ప్రతినిధి శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి ప్రాథమికోపాధ్యాయుల తగ్గింపు సందర్భమున సభలోని ఉపాధ్యాయ నియోజకవర్గాల ప్రతినిధులు చేసిన కృషిని అధ్యక్షుని దృష్టికితెచ్చారు.

"ఈ సంవత్సరము ఆగస్టు ప్రారంభములో నిర్బంధ ప్రాథమిక విద్యా పథకముక్రింద 3200 మంది ఉపాధ్యాయులనునియమించారు. దురదాదాపు తగ్గింపుపేరుతో అధికారులు దాదాపు సగముమందిని తీసివేయుటకు పూనుకున్నారు. జాతి క్లిష్టపరిస్థితులలో వున్న ఈ సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను తగ్గించడము విచారకరము. ఈ అనాలోచిత చర్యకు అసమ్మతిగా సభనుండి నిష్క్రమిస్తున్నాము" అని శ్రీ సుబ్బాశాస్త్రి చెప్పారు.

ఇతర ప్రతినిధులుకూడా ఇల్లాంటి ప్రకటనలే చేసి సమావేశమునుండినిష్క్రమించారు. నిష్క్రమించినవారిలో శ్రీయుతులు డి. వి. సుబ్బాశాస్త్రి, వి. పి. రామచారి, పి. శ్రీరామమూర్తి: ఎస్. రామకృష్ణయ్య, సిహెచ్. లక్ష్మయ్య, శ్రీ కూర్మాచార్యులు వున్నారు.

తగ్గించబడిన ఉపాధ్యాయులపట్ల సానుభూతి సూచకముగా పరిషత్‌లో మరొక ఉపాధ్యాయ నియోజకవర్గ ప్రతినిధి శ్రీ పి. నరసింగరావు నేడు సమావేశమునకు దూరముగా వున్నారు.

నిష్క్రమించిన తరువాత పరిషత్‌లోని ఉపాధ్యాయ ప్రతినిధులు పరిస్థితిని విశదము చేస్తూ ఒక ప్రకటన చేశారు.

పొదుపుకోసం విద్యుచ్ఛక్తి వాడకంపై నిర్బంధం

రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం: విలాసవినియోగాలకు తగ్గింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశం 18: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విద్యుచ్ఛక్తిని పొదుపు చేయుటకు కొన్ని చర్యలు తీసుకోవాలని నిశ్చయించింది.

నెట్ ఎధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతను జరిగిన సమావేశములో ఈ నిర్ణయము జరిగింది.

బల్బుకు బల్బుకు మధ్య 200 గజాల దూరమునకు లోబడి మధ్య వీధి బల్బులకు తీసివేయడము, సాయంత్రము 5-30-7-30 మధ్య బహ్యాంకరణ దీపాలు, సకటనలను నిరమించవలసిందిగా దుకాణదార్లను కోరడము, వివాహాలు మొదలైన వుత్సవాలకు తాత్కాలికముగా విద్యుత్ సరఫరాను నిషేధించడము ప్రభుత్వము నిర్ణయించిన చర్యలలో వున్నాయి.

శలవుదినాలను వారముమీద సర్దుబాటు చేయవలసిందిగా దుకాణదార్లను కోరాలనికూడా మంత్రివర్గము నిర్ణయించింది ఈ నిర్బంధాలు రాష్ట్రమంతటికి వర్తిస్తాయి,

ఇదిగాక తెలింగాణా ప్రాంతములో అదనముగా ఈ క్రింది నిర్బంధాలు అమలు జరుపుతారు రక్షణ పరిశ్రమలకుతప్ప కొత్తగా ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, పరిశ్రమలకు విద్యుత్‌సరఫరా చేయరు, తాత్కాలికముగా విద్యుత్‌సప్లయి వుండదు.

వీటన్నింటికీ తోడు హైదరాబాద్‌సికింద్రాబాద్ నగరాల్లో సాయంత్రం 5-30 7-30 మధ్య సినిమా ప్రదర్శనలు వుండవు అంటే మొదటిఆట మద్రాస్‌లో వలెనే సా. 7-30 లకు ప్రారంభమవుతుంది.

ఢిల్లీలో కందగాలు

న్యూఢిల్లీ, డిశంబరు 18 : ఢిల్లీ పౌరరక్షణ పథకం క్రింద రాజధానిలో వేలాది 'జడ్' ఆకృతి కందకాలు త్రవ్వబడ్డాయని ఢిల్లీ పౌరరక్షణ డైరక్టర్, శ్రీ పి. ఎల్. మెహతా నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు.

రాజధానిలో త్వరలో పరిమితమైన వెలుతురు ఏర్పాటును ప్రవేశపెట్టనున్నామని వారుతెల్పారు. పారిశ్రామిక ప్రాంతాలలో పౌరరక్షణ స్వచ్ఛంద సేవకులకును ఏర్పాటు చేయాలని తమ మిల్లుల్లో 'రక్షణ తీసుకునే గదులను' ఎంచాలని మిల్లుల అధికారులను కోరినట్టువారు చెప్పారు.

పాఠశాలలు, విశ్వ విద్యాలయ ఆవరణల్లో పౌరరక్షణ చర్యలు తీసుకొనబడుతున్నాయని వారు తెల్పారు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో మీకు ఎదురయ్యే విషయము గురించిగాని మీరు తెలుసుకోగోరినట్లయితే ఒక పొద్దుతిరుగుడుపువ్వు మీకు ఇష్టమగు ఒక పువ్వును పేరుపెట్టి, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీకు గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవితపూర్ణము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, ఉద్యోగ విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పర దేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మీకు తెలిగా వ్రాసి రు. 1.25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ప్రభావము లేవైనా వస్తే శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూచీపై న పంపబడును. మా భగవత్ప్రసాదంగా చేసేవిదల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP): JULLUNDUR CITY.

రాజమహేంద్రవరంలో కొండముచ్చుల బెడద

పట్టివేయడానికి ప్రభుత్వ చర్యలు

హైదరాబాద్, డిసెంబర్ 18 : రాజమండ్రి పట్టణములో ప్రజలకు బాధాకరముగా తయారైన కొండముచ్చులను పట్టించి త్వరలోనే అడవుల్లో వదిలివేయనున్నారు.

మునిసిపల్ పరిపాలనా శాఖమంత్రి శ్రీ లగడపాటి వెంకట్రావయ్య నేడు శాసన పరిషత్‌లో కోతులను పట్టుకునే ప్రవీణులను తెప్పించుటకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు శ్రీ రామకృష్ణయ్యకు తెలియజేశారు.

హైదరాబాద్ లాండ్ రివిన్యూచట్టం సవరణ

హైదరాబాద్ లాండ్ రివిన్యూ చట్టము శక్షన్ 67 (ఎ) ను సంస్కరించేవిషయం పరిశీలనలో వున్నట్లు రివిన్యూమంత్రి తెల్లడించారు.

శ్రీ గురువారెడ్డి ప్రశ్నకు సమాధానము ఇస్తూ తెలంగాణా ప్రాంతములో ఇజారా గ్రామాల్లోని పికెదార్లు, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) రిన్యూ చట్టము శక్షన్ 67 (ఎ) పరతులను సంతృప్తిపరచేవిదల చట్టాదార్లుగా మారవచ్చని చెప్పారు.

మద్రాసు, డిసెంబరు 18 : కేంద్ర పి. డబ్ల్యు. డి. పరిశోధన సంస్థను మద్రాసులో గిండీలో నెలకొల్పనున్నట్లు తెలియవస్తున్నది.

నెల్లూరుజిల్లాలో పొదుపు ఉద్యమం

రు 5 లక్షల 55 వేలు వసూలు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిసం 18: జీతాలలో పట్టివేయడంద్వారా చిన్నమొత్తాలను పొదుపుచేసే పథకం క్రింద 1962 నవంబర్‌మాసంలో రు 3430-05 న.పైసలు వసూలు చేయబడినది. నవంబర్ ఆఖరుకు మొత్తం రు 44943-05 న.పైసలు వసూలైనది.

చిన్నమొత్తాల పొదుపు పథకంక్రింద జిల్లాలో రెవిన్యూ అధికారులు నవంబర్‌లో రు 22683 లు వసూలు చేశారు. మొత్తం రు 405043-17 న.పైసలు వసూలైనది రివిన్యూ శాఖేతర అధికారులు నవంబర్‌లో జాతీయ పొదుపు ఉద్యమంక్రింద రు 1958లు వసూలు చేశారు ఈ పద్దుక్రింద నవంబర్ ఆఖరుకు మొత్తము రు 105212 లు వసూలైనది.

శాసన పరిషత్తు నాల్గు బిల్లులు ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 18: ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ నిన్న సాయంత్రము శాసనసభ ఆమోదించివున్న నాలుగు బిల్లులను ఆమోదించారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పరిపాలించిన అత్యవసర వస్తువుల కంట్రోలు స్వాధీనము (తాత్కాలిక అధికారములు) సవరణ బిల్లు, రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) స్వంతఆడవులు సవరణబిల్లు, ఆంధ్రప్రాంత కౌలుదారీ రెండవసవరణ బిల్లులను పరిషత్ ఆమోదించింది.

అంతకుముందు రవాణాశాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను బిల్లును ప్రతిపాదించినప్పుడు ప్రతిపక్షమునుండి తీవ్ర విమర్శవచ్చింది. పన్ను సవరణలతో శాసనసభ ఆమోదించిన ఈ బిల్లును ప్రాసు చేయడములో సంకోచించవలసరములేదని బిల్లును ప్రతిపాదిస్తూ మంత్రి చెప్పారు.

శ్రీ మక్దూం మొహియుద్దీన్ ఆదరాబాదరాగా తయారుఅయిన ఈబిల్లును సెలెక్టు కమిటీకి పంపకుండా ఈసభ ముందుకు తీసుకొని వచ్చి వుండవలసిందిగాదని అన్నారు. ఈ బిల్లును ఆమోదిస్తే జాతీయం అయిన రోడ్డు రవాణా కార్పరేషన్‌ను హతముచేసినట్లు అవుతుందని చెప్పారు.

"భారతదేశములో కల్లా ఆంధ్రప్రదేశ్‌లో మోటారు వాహనాలపై పన్ను అధికముగా వుంటున్నది. ఈబిల్లును ఆమోదించుటవలన రోడ్డురవాణా కార్పరేషన్ సాలీనా రు 75 లక్షలు వదులుకోవలసి వస్తుంది" అని శ్రీమక్దూం చెప్పారు.

శ్రీయుతులు సుబ్బారెడ్డి, పరకాల, యన్. రామకృష్ణయ్య, శ్రీరామమూర్తి గురవారెడ్డి చర్చలో పాల్గొన్నారు.

చర్చకు సమాధానమిస్తూ ఆర్. టి. సి. విషయంలో కొన్నిలోపాలు వుండవచ్చని, రోజువారీ సర్వీసు ప్రజలకు సంతృప్తికరముగా నడపవలసి వుంటుందని మంత్రి అంగీకరించారు. కిమ్యాసిస్టు సంస్థలు కొన్ని కొత్తమార్గాలు ఇందులో కొంత సరళము అన్నారు.

బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించవలసి ప్రతిపాదన వీగిపోయిన తరువాత పరిషత్ బిల్లును ఆమోదించింది.

వచ్చే ఏడాదినుంచి నిర్బంధ సైనిక శిక్షణ

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ వెల్లడి

జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా వచ్చే విద్యా సంవత్సరంనుంచి కళాశాలల, విశ్వవిద్యాలయాల విద్యార్థులకు నిర్బంధసైనిక శిక్షణ పథకం అమలు కాగలదని జాతీయ విద్యార్థి సైనికదళం డైరెక్టరు-జనరల్ మేజరు, జనరల్ వీరేంద్రసింగ్ నేడిక్కడ యన్. సి. సి. విన్యాస సందర్భంలో తెలిపారు.

పాఠ్యక్రమంలో సైనిక శిక్షణ

ఆంధ్ర విశ్వవిద్యాలయం గూడా వచ్చేఏటి నుంచి విశ్వవిద్యాలయం పాఠ్యక్రమంలో సైనిక శిక్షణను ప్రధాన విషయంగా ప్రవేశపెట్టబోతున్నట్లు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ పి. నారాయణ మైసూర్ బందరులో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం తాలూకు ఎకడమిక్ కౌన్సిలు, సిండికేట్లు ఇతర పూర్వమే ఎన్. సి. సి. విద్యార్థులకు పరీక్షలలో ప్రతిపేరుకు ఐదేసిమార్కులు చొప్పున కలపడానికి నిశ్చయించివున్నారు.

విద్యార్థులు అధిక సంఖ్యలో ఎన్. సి. సి. లో చేరాలని, అందుకు వారిని ఆధ్యాపకులు, తల్లిదండ్రులుగూడా ప్రోత్సహించాలనిగూడా డా. నారాయణ అన్నారు.

దేశం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట పరిస్థితిలో విద్యార్థులు ఎన్. సి. సి. లో చేరి సైనిక శిక్షణను పొందవలసిన అవసరం ఎంతైనా వున్నదని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆక్షేపణలకు జనవరి 31 వరకు వ్యవధి

హైదరాబాద్, డిశం 19. సర్వే, సెటిల్‌మెంటుకు సంబంధించిన విన్నపములు చేసుకొనుటకు గడువును మరల 1963 జనవరి 31 వరకు పొడిగించారు. ఆతరువాత అందే విన్నపములు పరిశీలించబడవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది.

సంస్కృత పరీక్షలు

చిత్తూరు, డిసెంబరు 16 : సంస్కృత భాషా ప్రచారిణీ సభ (చిత్తూరు) వారిచే నిర్వహింపబడు సంస్కృత పరీక్షలు 1963 మార్చి 2, 3, 4 తేదీలలో జరుగును. పరీక్షార్థులు జనవరి 20 వ తేదీలోగా దరఖాస్తులను పంపుకొనవలెను.

పత్రికా సంపాదకుల సహవాస సంఘం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: అఖిలభారత వార్తా పత్రికల సంపాదకుల మహానభ స్థాయీ సంఘం అధ్యక్షులు శ్రీ సి. కె. భట్టాచార్య 14 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన పత్రికా సహవాస సంఘంలో ఈ క్రిందిసభ్యులున్నారు.

శ్రీయుతులు సి. కె. భట్టాచార్య—ఎస్ ఆఫ్ షియో (జనసేవక్) దుర్గాదాస (ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ అలయన్సు) ప్రేమ్ భాటియా (టైమ్సు ఆఫ్ ఇండియా) యన్. సుల్తాన్‌కర్ (హిందూస్తాన్ టైమ్సు) కె. సుబ్రహ్మణ్యం (ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా) పి. డబ్ల్యు. జె. క్రాస్‌ల్యాండ్ (స్టేట్స్‌మన్) రణబీర్‌సింగ్ (డెయిలీ మిలాప్) చలపతిరావు (నేషనల్ హెరాల్డ్) యన్. జె. నానపోరియా (టైమ్స్ ఆఫ్ ఇండియా—బొంబాయి) ఫ్రాంక్ మొరేస్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) యస్. పార్థసారథి (హిందూ) తుషార్ కాంతిఘోష్ అమృతబజార్ పత్రిక) ఆర్. మాధవన్ నాయరు (ట్రిబ్యూన్) యస్. డి. ప్రాత్పన (భారత్.)

ఆంధ్రా యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్

వాల్తేరు, డిశంబరు 19 : ఆంధ్ర విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ సభ్యునిగా వైశాఖపట్నం వైద్యకళాశాలలో ప్రొఫెసర్‌గాను డైరెక్టరుగాను వుంటున్న డా॥ డి. జగన్నాథ రెడ్డిని యీనెల 6 వ తేదీన కో-అప్టు చేసినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటించారు.



మేలైన పంట పండించుటకు నిరంతరం నీరు అందించే మేటి సాధనం
కిర్లోస్కర్
ఎలెక్ట్రిక్ పంపు సెట్లు
మంచి 10 హార్సు పవరు వరకు టోటర్లీ ఎన్‌క్లోజ్‌డ్ మోటార్లతో
మీరు వేసే పైరు ఏదైనా సరే-చెరకు, పసుపు లేక గోధుమ ఏదైనా సరే దానికి సరియైన నీటి సరఫరా అవసరం. అయితే అందుకు మీరు చింతపడ నక్కరలేదు. ఈ పనిని కిర్లోస్కరు పంపింగ్ సెట్లు చక్కగా నిర్వహిస్తాయి. కిర్లోస్కర్ పంపు స



లడక్‌లో 1962 సెప్టెంబరు 7 వ తేదీనాటికి భారత్ - చైనా దళాలు నిలిచివున్న రేఖను, ఆతర్వాత కిమ్యూనిస్టు చైనా పెద్ద ఎత్తున దాడిచేసిఆక్రమించినభాగాలనుచూపుతున్న ఈపటంలో:

(1) 1962 సెప్టెంబరు 7 కు పూర్వం చైనా అక్రమంగా ఆక్రమించిన భాగాన్ని

(2) 1962 సెప్టెంబరు 7 న తేదీన చైనా భారతసైన్యాలు ముఖాముఖిని నిలిచివున్న రేఖను

(3) పెద్దఎత్తున దండయాత్ర చేసినతర్వాత చైనా ఆక్రమించిన భాగాన్ని

(4) 1959 నవంబరు 8 నాటి వాస్తవిక అధీన రేఖగా చైనా చిత్రిస్తున్న రేఖను చూపుతున్నది.

ఎగుమతుల పట్ల వ్యాపారుల అశ్రద్ధ

కేంద్రమంత్రివిమర్శ: ఉత్పత్తిలో కొంతశాతం ఎగుమతులకు కేటాయించాలని సూచన

(స్వ కీ య విలేఖరి)

బెంగుళూరు, డిసెంబరు 17: ఈ ఆవాంతర పరిస్థితిలో ముఖ్యంగా అవసరమైన విదేశద్రవ్యార్జనకు దేశంలోని ప్రతి పరిశ్రమ, వాణిజ్యసంస్థ తమ తమ ఉత్పత్తిలో కొంతశాతాన్ని ఎగుమతి చేసేందుకు కేటాయించాలి అని అంతర్జాతీయ వాణిజ్యశాఖమంత్రి శ్రీ మనూభాయ్‌షా నేటి సాయంత్రం యిక్కడ చెప్పారు.

మైసూరు వాణిజ్యమండలిలో ఉపన్యసిస్తూ, ఎగుమతుల అభివృద్ధికి ప్రభుత్వమేదో పోత్సహించాలంటూ పంటపాట పాడరాదని, వాణిజ్య పరిశ్రమలనాయకులు తమకు లాభాలు ఎక్కువగా రావడంలేదంటూ మాట్లాడరాదని, అంతర్జాతీయ ధరస్థాయికి దేశంలోని ధరస్థాయికి గల హెచ్చుతగ్గులను గోరంతలు కొండంతలుగా చేయరాదని శ్రీ మనూభాయిషా అన్నారు. ఉత్పత్తిలో ఎక్కువ భాగాన్ని ఎగుమతి చేసేందుకు కేటాయించడం ద్వారా, దేశంయొక్క రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యంకోసం త్యాగం చేయాలన్నారు.

తమదేశాల అభివృద్ధికి ఎగుమతులద్వారా తోడ్పడటంలో తూర్పుఖండంలో జపాను సంస్థలయొక్క, పశ్చిమఖండంలో క్రుప్స్, రాక్‌ఫెల్లర్ సంస్థల పట్టుదలను, దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవచ్చన్నారు.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికా కాలాల్లో ఎగుమతుల అభివృద్ధి విషయంలో భారత్ చెప్పుకోతగినంతగా అభివృద్ధిని సాధించలేదని, తృతీయ ప్రణాళికాకాలంలో ఎగుమతులద్వారా రు 720 కోట్లు ఆర్జించాలని ఆశ్యమని, స్వాతంత్ర్యం వచ్చి 15 ఏండ్లు అయినా, చైనా దురాక్రమణ జరిపినా, దేశంలో అవాంతరస్థితి ఏర్పడినా వాణిజ్యవర్గాలవారు సమయానికి తగినట్లుగా వ్యవహరించలేకున్నారని శ్రీ షా అన్నారు.

ఉత్పత్తిలో 75 శాతం బదులు ఎగుమతి చేసి సాయపడి రు 7300 కోట్లు విదేశద్రవ్యాన్ని సంపాదిస్తున్నదని, జంషెడ్ క్రుప్స్‌సంస్థ ఒక్కటే రు 4800 కోట్ల విలువకు ఎగుమతులను చేస్తున్నదని అమెరికాలో రాక్‌ఫెల్లర్ సంస్థ ఒక్కటి రు 970 కోట్ల విలువకు ఎగుమతులు చేస్తున్నదని, ఈ దృష్టాన్ని చూస్తే భారత్ ఎగుమతుల విషయంలో చెప్పుకోతగినంతి అభివృద్ధిని సాధించలేదనే చెప్పాలని శ్రీ షా అన్నారు. తేయాకు జనుము లాంటి సరకులు విదేశద్రవ్యార్జనలో భారత్‌ను చాలాముందుకు తీసుకపోలేవన్నారు.

తమకు ప్రోత్సాహం కల్పించమని ప్రభుత్వాన్ని వ్యాపారస్తులుకోరడం దీర్ఘకాలికంగా చూస్తే వాణిజ్యవ్యవస్థకు చాలా హానికరమన్నారు. దేశంలోని వ్యాపారస్తులు ఆర్థిక రంగంలో పోరాటాన్ని కొనసాగించాలని మంత్రి శ్రీ మనూభాయ్‌షా కోరారు.

ఎగుమతి వ్యాపారం అభివృద్ధి అవసరం

ఎర్నాకులం, డిశంబరు 16: ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధిచేయడానికి భారత ప్రభుత్వం జరిపిన నిర్విరామకృషివల్ల ఆ వ్యాపారం తగ్గక, 600-625 కోట్ల మధ్య నిలబడివున్నదని కేంద్ర అంతర్జాతీయ వ్యాపారమంత్రి శ్రీమనూభాయ్‌షావ్యక్తంచేశారు.

జరిగిన 15-20 సంవత్సరాలలో ప్రపంచం వ్యాపారం రెట్టింపు అయినా, అందులో భారత వ్యాపారం 2 శాతంగాకూడా లేకపోవడం విచారించతగిన విషయంగావున్నదని ఆయన చెప్పారు.

భారతదేశం వ్యాపారం పెరక్కపోవడానికి కారణాలు వివరిస్తూ, ఈ వ్యాపారం అనాదినుంచి ఒకేరకమైన వస్తువులలో జరగడం ముఖ్యకారణంగా శ్రీషా పేర్కొన్నారు. ముందు ముందు ఈ వ్యాపారం బాగుపడుతుందని, ఇతర దేశాల వస్తువులకు ఏమాత్రం తీసిపోనివస్తువులను భారత్ గూడా తయారు చెయ్యగలదని, ప్రస్తుతం ఎగుమతి వ్యాపారంలో పాల్గొంటున్న వర్తకులు భాగస్వాములకు మధ్యే ఏకమై పనిచేస్తే, పరిస్థితి ఇప్పటికన్నా బాగుపడుతుందని శ్రీషా చెప్పారు.

శ్రీ షా విల్లింగ్టన్ ద్వీపంలో ఒక సభలో మాట్లాడుతూ ఇంకా ఇల్లా చెప్పారు: విదేశాలలో అభిరుచులు మారుతున్నాయి. వాటిని గ్రహించి మనం సరుకులు తయారుచెయ్యాలి; అమ్మాలి మనమేమో దేశాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకొని, విదేశాల సంగతి మరిచిపోతున్నాము. విదేశాలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారాన్ని ఒక శిల్పంలా అభివృద్ధి చేసుకుంటే తప్ప మనకు లాభంవుండదు. మనకు విదేశీ ద్రవ్యం కావాలి. అది వుంటేనేగాని దేశం అభివృద్ధి చెందదు. అందుకు విదేశాలలో వ్యాపారం అధికం కావాలి. ఇతరదేశాలు ఇచ్చే అప్పులమీద జీవించడం ఎవరికీ క్షేమంకాదు."

హిమాలయా - పై సైనికులకు సరఫరా: విమానదళం నైపుణ్యం

శ్రీ, డిసెంబర్ 18:

లడక్‌లో ఎంతో ఎత్తయిన కొండలపైవుండి, దేశరక్షణలో నిమగ్నులయిన మన సైనికులకు సకలసంభారాలనూ చేరవేయటంలో మన విమానదళం చూపుతున్న చాకచక్యం, నేర్పు, నిపుణతా అత్యంత ప్రశంసార్హాలు.

10 వేలనుంచి 18 వేల అడుగుల ఎత్తున వుండే హిమాలయ పర్వతశ్రేణులమీద వున్న సైనికులకు ఈ సంభారాలను అందచేసేందుకు మన విమానదళ చోదకులు డకోటాలనూ రన్వన్ రవాణా విమానాలనూ 16 వేల నుంచి 20 వేల అడుగులవరకూ ఎత్తున నడపవలసి వుంటుంది. హిమాలయాలలో కొన్ని శృంగాలు 26 వేలనుంచి 29 వేల అడుగుల ఎత్తువరకూ వుంటాయి. ఆశృంగాల మీదుగా పోవటం సాధ్యపడనందున మన చోదకులు వేరేమార్గాలు కనుగొన్నారు. మనవాండ్లు వాడిన విమానాశ్రయాలలో అతిఎత్తున వున్నది. దౌలత్‌బేగ్ ఓల్డీ విమానాశ్రయం. అది 1 400 అడుగుల ఎత్తునవుంది. ఇంతఎత్తునవున్న విమానాశ్రయం ప్రపంచంలో ఇంకొకటిలేదు.

ఇటీవలి పోరాటాల సమయంలో ఈ విమానాలపై చైనా సైనికులు కాల్పులు జరిపారు కాని, అందువల్ల నష్టం ఏమీ వాటిల్లలేదు. రష్యానుంచి వచ్చిన హెలికాప్టర్లు అగ్రస్థావరాలనుంచి మన సైనికులను ఖాళీ చేయటంలోనూ, గాయపడినవారిని తరలించటంలోనూ బాగా తోడ్పడ్డాయి.

కొండల మధ్య, విపరీత వాతావరణంలో ఈ ప్రయాణాలు చేయటంలో చోదకులు బహు జాగరూకులై వుండాలి. అణుమాత్రం పొరపాటు జరిగినా అపాయం సంభవిస్తుంది. అందుచేత విమానదళం ఈ కార్యక్రమాన్ని బహు కట్టుదిట్టంగా నిర్వహిస్తుంది.

ఇందులో రష్యానుంచి చేయబడే వాతావరణ వార్తాప్రసారాలు మన చోదకులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అవే కాక, ప్రత్యేక శిక్షణ పొందిన పరిశీలకులు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందజేస్తూ వుంటారు. ఈ రేడియో ప్రసారాలు చైనానుంచి జరగవు.

శీతాకాలంలో లడక్ చాలాభాగం మంచుమయం అవుతుంది. కాబట్టి సరఫరాలన్నీ విమానాల ద్వారానే వస్తాయి. రష్యా ఐ. ఎల్. 14 విమానాలు, ఎ. ఎన్. 12 విమానాలూ, డకోటాలు కాక, అమెరికానుంచి వచ్చిన బ్రహ్మాండమైన సి. 130 విమానాలు కూడా ఇక్కడికి సరఫరాలు చేరవేస్తున్నాయి. అమెరికన్ విమానాలకు మాత్రం అ దేశస్థులే చోదకులుగా వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాఫీతోటల పెంపకం

కేంద్రంచే రు 7-47 లక్షల ఋణం మంజూరు

(స్వ కీ య విలేఖరి)

బెంగుళూరు, డిశంబరు 17: తృతీయ ప్రణాళికా కాలంలో 550 ఎకరాలలో కాఫీ తోటలు పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రు 7-47 లక్షం ఋణాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ ఋణమొత్తం కేంద్రానికి 10 సంవత్సరాలలో 5 వ వాయిదాగా చెల్లించవలసివుంటుంది. 6 వ సంవత్సరం ప్రారంభంనుండి ప్రతి సంవత్సరం ఋణమొత్తంలో 20 శాతం ప్రతిసంవత్సరం చెల్లించాలి. ప్రయోగాత్మక చర్యగా ఆంధ్రప్రదేశ్‌లో 300 ఎకరాలలో కాఫీ మొక్కలు నాటడమైనది.

కాఫీబోర్డు 55 వ వార్షికసమావేశంలో ఉపన్యసిస్తూ కాఫీబోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి పై విషయాన్ని తెల్పారు.

రక్షణ నిధికి రైఫిల్

రాజంపేట, డిశంబర్ 18: స్థానిక 'ప్రజా మోర' సంపాదకుడు శ్రీ ఆరెం అన్నయ్య తన రైఫిల్‌ను రక్షణనిధికి విరాళంగా సబ్-కలెక్టర్‌కు సమర్పించారు. ఇందుకు శ్రీ ఆరెం అన్నయ్యను అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య అభినందించారు. (స్వ. వి.)

ఆగాఖాన్ విరాళం

న్యూఢిల్లీ, డిశంబరు 17: జాతీయరక్షణ నిధికి ఆగాఖాన్ 2 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు.

మొత్తానికి ఒక చెక్కును ఆగాఖాన్ అనుచరుడు శ్రీ హాజీ నేడు ప్రధానమంత్రికి అందజేశారు.

కరుణాకరమైన కమనీయమైన చిత్రం అని పత్రికాప్రపంచం చేసిన ప్రశంసలు ప్రేక్షకప్రపంచం అంతా ప్రతిధ్వనిస్తున్నాయి

కుటుంబంతో కూడి చూడతగ్గ కరుణరస పూరితమైన చిత్రం
- ఆంధ్రప్రభ

హృదయాలను కదిలించే కథ... ... ఉత్తమమైన నటన...
- ఆంధ్రజ్యోతి

.....ప్రేక్షకుల హృదయాలను తన్మయత్వంలోకి తీసుకొనివెళ్లే బాక్సీ చిత్రం - సాంకేతిక విలువలు ఉన్నతప్రమాణంలో ఉన్నాయి... భావోద్రేకాలం చిత్రమంతటా నెత్తుపట్టుగానే వుంది
సుబహ్మణ్యం పత్రిక ఆంధ్రప్రభ

... a Fine Family Fare - It is a Fascinating Family drama.....
- INDIAN EXPRESS

మమత మాధుర్యం చూపి మనసు కదిలించే చిత్రం.... ఇంతకు బక్కని చిత్రం తీసిన సాంకేతిక నిపుణులు అందరూ అభినందనీయులు
- విశాలాంధ్ర

చిత్రం ప్రేక్షకుల మన్ననలను చూరగొంటుందనటంలో సందేహం లేదు - చిత్ర

..... కరుణరస ప్రధానమైన గొప్ప చిత్రం.....
- సినిమా

..... Savithri is the gleaming centre jewel of this tiara... She laughs, sings or cries and the audience smiles hums or sighs with her...
- MOVIE LAND

50 వ రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్ -

రక్తసంబంధం

మాటలు. ముళ్ళపూడి వెంకటరమణి. పాటలు. ఆరుద్ర
సి.నారాయణరెడ్డి. కొసరాజు. అనిసెట్టి. దాశరథి.
సంగీతం. ఘంటసాల. కెమెరా. సి. నాగేశ్వరరావు
దర్శకుడు
నిర్మాతలు
తప్పకుండా చూడండి వి. మధుసూదనరావు సుందరలాల్ నహాతా. డూడీ

రోజూతొడిగే దుస్తులు
సన్‌లైట్ వల్ల
ఎంత తెలుపో
ఎంత కాంతియో

రోజూ తొడిగే దుస్తులు. ఎంతో కొత్తగాను, ఎంతో శుభ్రంగాను మరియు తెల్లగాను, కాంతిగాను వున్నవి...సన్‌లైట్‌తో వుతుకుట వల్లనే. మీ ఇంట్లో బట్టలన్నిటినీ వుతుకుటకు సన్‌లైట్ వాడండి.

సన్‌లైట్ ఉత్తమ సురగనిచ్చే శుద్ధమైన సబ్బు
కొండప్రాంత పేవర్ ఉత్పత్తి
S. 33-X32 TM

అధునాతనస్త్రీలు

...తమ జుత్తును సబ్బుతోగాని, ఇంట్లో చేసిన షాంపూతో గాని రుద్దుకోరు. మామూలు సబ్బు జుత్తును కాంతి విహీనంగా చేస్తుంది. ఇంట్లోచేసిన షాంపూలోవుండే నలుసులను కడిగి వేసుకొనడం కష్టం.

టాటావారి షాంపూను ఉపయోగించండి

...దీని మూలంగా జుత్తు పరిశుభ్రమయి చక్కని సువాసనతో మీకు హాయిని గొల్పుతుంది. హెచ్చునురగ మురికినికడిగి వేసి జుత్తును మెత్తగా నిగనిగలాడేటట్టు చేస్తుంది. మళ్లీ తల అంటుకొనేవరకూ దీని సువాసన మిమ్ము వీడదు.

పరిశుభ్రమైన, మెత్తనైన, నిగనిగలాడే, సువాసన వెదజల్లే జుత్తుకోసం

టాటావారి షాంపూ

TTT. 29 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703